మంగళవారం 23 జూలై 2024 https://www.telugudesam.org



# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

ఐదు రోజులు అసెంబ్లీ సమావేశాలు 4
అబద్ధాలే వైసీపీ అజెండా: మంత్రి సంధ్యారాణి 8
జగన్ భవిష్యత్తు అంధకారమే: మంత్రి డోలా 9



## విజనరీ లీడర్ చంద్రబాబుతోనే

# నవ్యాంధ్ర అభివృద్ధి

- రాష్ట్ర విభజన తర్వాత సవాళ్లకు ఎదురొడ్డారు
- పెట్టుబడుల ఆకర్షణలో నెంబర్ 1గా నిలిపారు
- రాజధాని నిర్మాణానికి తీవ్రంగా శ్రమించారు
- 2019లో ప్రభుత్వం మార్పుతో అభివృద్ధికి విఘాతం
- విధ్వంస పాలనతో విభజన కన్నా రాష్ట్రానికి తీవ్రనష్టం
- మార్పును కాంక్షించే ప్రజలు కూటమిని గెలిపించారు
- వారి ఆకాంక్షలను నెరవేర్చే బాధ్యత సభ్యులపై ఉంది
- 2047 వికసిత్ భారత్ నమూనాతో పనిచేయాలి
- రాష్ట్ర పునర్నిర్మాణానికి ప్రజలు సహకరించాలి
- అసెంబ్లీ సమావేశాల్లో గవర్నర్ అబ్దుల్ నజీర్ ప్రసంగం

2 లో

# కక్షసాధింపు రాజకీయాలొద్దు

- మళ్లీ పాతడ్రామాలే ఆడుతున్న జగన్ రెడ్డి
- శాంతి,భద్రతల విషయంలో గట్టిగా ఉంటాం
- తప్పు చేసినవారిని చట్టప్రకారమే శిక్షిద్దాం
- ఇసుకలో మంత్రులు, ఎమ్మెల్యేలు వేలుపెట్టొద్దు
- ఖాళీ ఖజానా అప్పగించారు
- సవాళ్లు, సమస్యలు అధిగమిద్దాం
- ప్రజలకు సంక్షేమం, అభివృద్ధి అందిద్దాం
- తక్షణం రోడ్ల గుంతలు పూడ్చాలి
- మూడు పార్టీల నేతలు కలిసి పనిచేయాలి
- కూటమి ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల సమావేశంలో సీఎం చంద్రబాబు దిశానిర్దేశం

3 లో



## పొలిటికల్ పెన్‌కౌంటర్



రాజకీయ మర్యాద విస్మరించిన జగన్ -సీఎం చంద్రబాబుపై అనుచిత వ్యాఖ్యలు చేసి అక్కసు వెళ్లగక్కారు. ఎన్నికల హామీలను అమలు చేయలేకపోతే.. ప్రజలు ఎక్కడ నిలదీస్తారోనని చంద్రబాబు భయపడుతూ అబద్ధాలు చెబుతున్నారని పిచ్చి వ్యాఖ్యలకు తెగబడ్డారు. అసెంబ్లీలో మైకు ఇస్తే ప్రభుత్వాన్ని దులిపేస్తాననన్న భయంతోనే ప్రతిపక్ష హోదా ఇవ్వడం లేదని జగన్ గొప్పలు చెప్పుకోవడం విడ్డూరం.

పాలనేమొ ప్రశాంతం
అభివృద్ధీ.. ఆకాశం.!
చంద్రబాబు ప్రజ్ఞచూసి..
జలగన్నకు చలిజ్వరం!!

పెనుసవాలె తలవొంచును
పట్టుదలకు కాళ్ళ మొక్క!
వటవృక్షం బాబుముందు
జగనెంత.. కలుపుమొక్క!!

చంద్రబాబు డిక్షనరీలొ
భయమన్నది లేనెలేదు!
అతనితత్వమెప్పటికీ
జ.మో.రె-కు బోధపడదు!!

భవితపైన మొదలైందీ
జలగన్నకు పెను భయం..!
చెల్లించగ తప్పదుగా
పాపాలకు తగు మూల్యం!!

-మహాదేవ

## ఈ సారి 11లో 1 మాయమవుతుంది!

- పులివెందుల ఎమ్మెల్యేకి ఇంకా తత్వం బోధపడలేదు
- అధికారం పోయిందనే బాధ, అక్రమార్జన ఆగిందనే ఆవేదన
- నిరాశ, నిస్పృహలో కూరుకుపోయి మతిలేని మాటలు
- జగన్‌కు లోకేష్ కౌంటర్

5 లో



## జనం గట్టిగా బుద్ధిచెప్పినా జగన్ మారలేదు

- ఇంకా తానే సీఎం అనుకుంటున్నాడు
- వ్యక్తిగత గొడవలకు రాజకీయ రంగు
- అవాస్తవ ప్రచారంతో రాజకీయ కుట్ర
- ధ్వజమెత్తిన డిప్యూటీ సీఎం పవన్



4 లో

## రైతులందరికీ బీమా అమలు కావాలి

- విపత్తు సమయాల్లో రైతులకు న్యాయం జరగాలి
- గత ప్రభుత్వంలో బీమా వ్యవస్థను ఛిన్నాభిన్నం చేశారు
- ఉత్తమ బీమా విధానాన్ని తీసుకురావాలి
- అధికారులతో సమీక్షలో మంత్రుల ఆదేశం
- సమీక్షలో పాల్గొన్న మంత్రులు అచ్చెన్నాయుడు, పయ్యావుల కేశవ్, నాదెండ్ల మనోహర్

4 లో

## హాయ్ జగన్.. రఘురామ పలకరింపు

- భుజంపై చెయ్యి వేసి మరీ మాటలు
- రోజూ అసెంబ్లీకి రావాలని కోరిన వైనం
- తప్పకుండా వస్తానని బదులిచ్చిన జగన్
- అసెంబ్లీలో తొలిరోజు ఆసక్తికర సంఘటన

4 లో

## అసెంబ్లీ వద్ద జగన్ రచ్చ!

- నల్ల కండువాలతో, సేవ్ డెమోక్రసీ ప్లకార్డులతో హల్‌చల్
- అడ్డుకున్న పోలీసులపై చిందులు
- ఏక వచనంతో సంబోధిస్తూ బెదిరింపులు
- ఇన్నాళ్లకు ప్రజాస్వామ్యం గుర్తొచ్చిందా అని నవ్వుకున్న జనం

5 లో



## పెద్దిరెడ్డి పాపాల ఫైళ్లు తగలెట్టేశారా?

- మదనపల్లె మంటలపై అనుమానాలు
- సబ్ కలెక్టరేట్‌లో అగ్ని ప్రమాదంపై సీఎం సీరియస్
- వెంటనే హెలికాప్టర్‌లో సంఘటనా స్థలానికి వెళ్లాలని డీజీపీకి ఆదేశం
- ఆదివారం అర్ధరాత్రి వరకు ఆఫీసులోనే తిరుగాడిన ఉద్యోగి
- అదుపులోకి తీసుకున్న పోలీసులు
- ప్రమాదం కాదు.. కావాలని చేసిందే: డీజీపీ
- పెద్దిరెడ్డిపైనే అనుమానాలు: మంత్రి అనగాని

7 లో

# విజనరీ లీడర్ చంద్రబాబుతోనే నవ్యాంధ్ర అభివృద్ధి





అమరావతి(చైతన్యరథం): అసెంబ్లీ సమావేశాల ప్రారంభం సందర్భంగా ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ అబ్దుల్ నజీర్ తన తొలి ప్రసంగం చేశారు. కొత్తగా ఎన్నికైన సభ్యులకు, కూటమి ప్రభుత్వానికి శుభాకాంక్షలు తెలిపారు. విజనరీ లీడర్ చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధి, సమ్మిళిత అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఉద్ఘాటించారు. రాష్ట్ర విభజనతో నవ్యాంధ్రకు నష్టం వాటిల్లిందని, అలాంటి స్థితిలో అన్నిరంగాల అభివృద్ధికి చంద్రబాబు తీవ్రంగా కృషిచేశారని గుర్తుచేశారు. 2014నుంచి 2019వరకు రాష్ట్రానికి పెట్టుబడుల వరద కొనసాగిందని, అనేక సంస్థలు రాష్ట్రంలో పెట్టుబడులకు ముందుకొచ్చాయని తెలిపారు. రాష్ట్ర విభజన వల్ల ప్రతికూల ప్రభావం ఉన్నప్పటికీ సవాళ్లను సంక్షోభాన్ని ప్రభుత్వం అవకాశంగా మార్చుకున్నారని. సన్‌రైజ్ ఆంధ్రప్రదేశ్‌కు ప్రభుత్వంగట్టి పునాదివేసి రాజధాని నిర్మాణానికి ఎంతో కృషిచేశారని ప్రశంసించారు. గోదావరి, కృష్ణా నదుల అనుసంధానంతో పట్టిసీమ రికార్డు సమయంలో పూర్తయిందని తెలిపారు. ఏడాది సమయంలోనే చంద్రబాబు ప్రభుత్వం పట్టిసీమ పూర్తిచేసిందని, చంద్రబాబు హయాంలో పోలవరం ప్రాజెక్టు 72శాతం పూర్తయిందని గుర్తుచేశారు. కరవు నివారణ చర్యలు, రియల్ టైమ్ గవర్నెన్స్, అమరావతి ప్రాంత అభివృద్ధి, కొత్త సచివాలయం, శాసనసభ భవననిర్మాణం చేశారని తెలిపారు. చంద్రబాబు దూరదృష్టి నాయకత్వం వల్లే 2014-19మధ్య అభివృద్ధి సాధ్యమైందని వివరించారు. 1996 నుంచి 2004వరకు ప్రభుత్వం అనుసరించిన

- రాష్ట్ర విభజన తర్వాత సవాళ్లకు ఎదురొడ్డారు
- పెట్టుబడుల ఆకర్షణలో నెంబర్ 1గా నిలిపారు
- రాజధాని నిర్మాణానికి తీవ్రంగా శ్రమించారు
- 2019లో ప్రభుత్వం మార్పుతో అభివృద్ధికి విఘాతం
- విధ్వంస పాలనతో విభజన కన్నా రాష్ట్రానికి తీవ్రనష్టం
- మార్పును కాంక్షించే ప్రజలు కూటమిని గెలిపించారు
- వారి ఆకాంక్షలను నెరవేర్చే బాధ్యత సభ్యులపై ఉంది
- 2047 వికసిత్ భారత్ నమూనాతో పనిచేయాలి
- రాష్ట్ర పునర్నిర్మాణానికి ప్రజలు సహకరించాలి
- అసెంబ్లీ సమావేశాల్లో గవర్నర్ అబ్దుల్ నజీర్ ప్రసంగం





ప్రగతి శీల ప్రజా విధానాలతోనే నేడు ప్రపంచవ్యాప్తంగా తెలుగు ప్రజల దారితీసి అత్యధికంగా సంపాదిస్తున్న భారతీయ ప్రవాసులుగా ఉన్న వారిలో ఒకరిగా ఉండటానికి వీలు కల్పించాయని తెలిపారు.

## అభివృద్ధికి విఘాతం...
## ప్రజల ముందు వాస్తవాలు

2019లో వైసీపీ అధికారంలోకి వచ్చాక అన్ని రంగాలు దెబ్బతిన్నాయి. 2019 నుంచి 2024 మధ్య కాలంలో రాష్ట్రం అప్పుల ఊబిలోకి వెళ్లింది. ఉమ్మడి రాష్ట్రంలో రూ.1,06,176 ఉండగా విభజిత ఆంధ్రప్రదేశ్‌లో రూ.93,121కి పడిపోయింది. ప్రజావేదిక కూల్చివేతతో మొదలైన విధ్వంసం 2024 జూన్‌లో పాలన ముగిసేవరకు నిరంతరాయంగా కొనసాగింది. ప్రజా స్వామ్యం ప్రమాదంలో పడింది. అమరావతిని నాశనం చేశారు. ప్రతీకార రాజకీయాలు రాష్ట్రం యొక్క శ్రేయస్సు, అభివృద్ధి అవకాశాలను తీవ్రంగా దెబ్బతీశాయి. బ్రాండ్ ఏపీకి అతిపెద్ద నష్టం జరిగింది. రాష్ట్రంలో పెట్టు బడులు పెట్టేందుకు చెప్పుకోదగ్గ కంపెనీలు ఏపీ ముందుకు రాలేదు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దెబ్బతింది. గత ఐదేళ్ల పాలనలో వ్యవస్థల వైఫల్యం, అవినీతిపై వాస్తవాలను ప్రజల ముందు ఉంచాలనే ఒత్తిడి ఈ ప్రభుత్వంపై ఉంది. ఈ నేపథ్యంలో వాటిని విశదీకరిస్తూ ఈ ప్రభుత్వం శ్వేతపత్రాలను విడుదల చేసింది. ఆయారంగాల్లో ఏ విధంగా నష్టం జరిగిందో వివరించారు.

## ప్రజల ఆకాంక్షలను నెరవేర్చే బాధ్యత సభ్యులపై ఉంది

ఎన్నికల ప్రక్రియలో ప్రజలు చురుగ్గా పాల్గొన్నారు. మార్పు కావాలని ప్రజలు ఆకాం క్షించారు. కూటమికి అధికారం కట్టబెట్టారు. ప్రజల ఆకాంక్షలను నెరవేర్చే బాధ్యత సభ్యుల పై ఉందని గుర్తు చేశారు. ప్రభుత్వ పరిపాలనను తిరిగి గాడిలో పెట్టడం చాలా సవాలుతో కూడుకున్న పని. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను నేరవేర్చడం ప్రారంభించడం ద్వారా సూపర్ సిక్స్ వాగ్దానాలకు కట్టుబడి ఉన్నట్లు ప్రకటించింది. ప్రస్తుత ఆందోళనకరమైన ఆర్థిక పరిస్థితిని అర్థం చేసుకుని రాష్ట్ర పునర్నిర్మాణంలో ప్రభుత్వానికి సహకరించాలని రాష్ట్ర ప్రజలకు నేను విజ్ఞప్తి చేస్తున్నాను. 2047 నాటికి వికసిత్ భారత్ అనే నూతన అభివృద్ధి నమూనా దృష్ట్యా పనిచేయాల్సిన అవసరం ఉంది. ఇప్పుడు మనం క్లిష్టతరమైన పరిస్థితులలో కలుస్తున్నాము. అర్థవంతమైన చర్చల తరువాత బడ్జెట్‌కు వెళ్లాలని ఆకాంక్షిస్తున్నాను అంటూ ప్రసంగం ముగించారు.









# కక్షసాధింపు రాజకీయాలొద్దు

- మళ్లీ పాతడ్రామాలే ఆడుతున్న జగన్‌రెడ్డి
- శాంతి, భద్రతల విషయంలో గట్టిగా ఉంటాం
- తప్పు చేసినవారిని చట్టప్రకారమే శిక్షిద్దాం
- ఇసుకలో మంత్రులు, ఎమ్మెల్యేలు వేలుపెట్టొద్దు
- ఖాళీ ఖజానా అప్పగించారు
- సవాళ్లు, సమస్యలు అధిగమిద్దాం
- ప్రజలకు సంక్షేమం, అభివృద్ధి అందిద్దాం
- తక్షణం రోడ్ల గుంతలు పూడ్చాలి
- మూడు పార్టీల నేతలు కలిసి పనిచేయాలి
- కూటమి ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల సమావేశంలో సీఎం చంద్రబాబు దిశానిర్దేశం



అమరావతి(చైతన్యరథం): కక్షసాధింపు రాజకీయాలు వద్దని కూటమి ఎమ్మెల్యేలకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు స్పష్టం చేశారు. అదే విధంగా ఉచిత ఇసుకలో జోక్యం చేసుకోవద్దని గట్టిగా చెప్పారు. వివేకా హత్య కేసులో ఆడిన నాటకాన్నే జనం మరోసారి ఆడుతున్నారన్నారు. ఆర్థికంగా దాదాపు దివాళా తీసిన పరిస్థితుల్లో గత ప్రభుత్వం ఖాళీ ఖజానాను మనకు అప్పగించిదన్నారు. మనముందున్న సవాళ్లు, సమస్యలను పరిష్కరించుకుంటూ ముందుకెళ్లి రాష్ట్ర ప్రజలకు సంక్షేమం, అభివృద్ధి అందించేందుకు చిత్తశుద్ధితో కృషి చేద్దామన్నారు. సోమవారం అసెంబ్లీ కమిటీ హాలులో కూటమి ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల సమావేశంలో సీఎం చంద్రబాబు పాల్గొన్నారు. దాదాపు గంటన్నర సేపు సాగిన ఈ సమావేశంలో అసెంబ్లీలో చర్చించే అంశాలు, ప్రజా సమస్యలు, కూటమి ప్రభుత్వ నిర్ణయాలు, ఫలితాలు, ఎమ్మెల్యేల బాధ్యత, పనితీరు వంటి అంశాలపై ముఖ్యమంత్రి దిశా నిర్దేశం చేశారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రులు హాజరైన ఈ సమావేశంలో శాంతి,భద్రతలు,ఉచిత ఇసుక విధానంపై సీఎం చంద్రబాబు పలు జాగ్రత్తలు చెప్పారు. తప్పుడు కేసులో అక్రమంగా అరెస్ట్ చేసి, 53 రోజులు తనను జైల్లో ఉంచారన్నారు. కక్షసాధింపులకు పాల్పడాలంటే అందరికన్నా ముందు తానే ఉండాల్సి వస్తుందని సీఎం చంద్రబాబు అన్నారు. కానీ జనం అఖండ మెజారిటీతో మనల్ని గెలిపించింది కక్ష సాధింపులకు దిగేందుకు కాదన్నారు. ప్రజలు మనపై ఎంతో నమ్మకం పెట్టుకుని అధికారం మన చేతిలో పెట్టారు. ఆ నమ్మకాన్ని నిలబెట్టేలా మనం మంచి పాలన అందించాలి.. అందుకనుగుణంగా నడుచుకోవాలని సీఎం చంద్రబాబు అన్నారు.

## ప్రజలకు మంచి చేయడానికి వచ్చాం

గత ప్రభుత్వం వ్యవస్థలను పూర్తిగా నాశనం చేసింది. ఆర్థిక శాఖ పరిస్థితి అత్యంత దారుణంగా ఉంది. ఏ రాష్ట్రంలోనూ ఈ పరిస్థితి ఉండి ఉండదు. కనీసం అత్యవసర పనులకు కూడా నిధులు ఖర్చు చేయలేని పరిస్థితిలో ఖజానాను మనకు అప్పగించారు.గత ప్రభుత్వ అసమర్థ, విధ్వంస నాయకత్వం కింద అధికారులు గాడి తప్పారు, వ్యవస్థలు నిర్వీర్యం అయ్యాయి. మన ప్రభుత్వం ముందు అనేక సవాళ్లు, సమస్యలు ఉన్నాయి... అవన్నీ పరిష్కరించుకుంటూ సంక్షేమం, అభివృద్ధి అందించాలి. నాడు ప్రజాస్వామ్యం అనేది లేకుండా పాలన చేశారు. పవన్ కళ్యాణ్ విశాఖ వెళితే అక్కడ అడ్డుకున్నారు. అక్రమంగా నన్ను జైల్లోపెట్టిన సందర్భంలో పరామర్శకు వస్తుంటే కూడా అడ్డుకున్నారు. ప్రతిపక్ష నేతగా నాడు నేను ఎక్కడికి వెళితే అక్కడ ఆటంకాలు సృష్టించారు. నేను ఎక్కడికి వెళితే అక్కడ ఆపారు. 5 ఏళ్లు జగన్ ప్రభుత్వం చేయని అరాచకం అంటూ లేదు. అయినా నాడు జగన్ చేసినట్లు మనం చేయకూడదు. వాళ్లు రాష్ట్రాన్ని దోచుకోవడానికి వచ్చారు.దోచుకున్నారు. వెళ్లిపోయారు. మనం రాష్ట్రాన్ని నిలబెట్టడానికి, ప్రజలకు మంచి చేయడానికి వచ్చామని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు.

## వ్యక్తిగత కక్షలతో జరిగిన హత్యపై నానా యాగీ

నాడు అత్యంత పాశవికంగా వివేకానందరెడ్డిని హత్య చేసి మనపై తోసేశారు. వివేకా హత్యపై ఎన్ని డ్రామాలు ఆడారో మనం చూశాం. వైసీపీ ఫేక్ ప్రచారం ఎలా చేస్తుంది అనడానికి వినుకొండలో ఇటీవల జరిగిన హత్య మరో ఉదాహరణ. వినుకొండలో వ్యక్తిగత కక్షలతో జరిగిన హత్యపై జగన్ నానా యాగీ చేస్తూ ఏకంగా రాష్ట్రపతి పాలన పెట్టాలి అంటున్నాడు. తప్పులు చేసి తప్పించుకోవడంలో వైసీపీ వాళ్లు అరితేరారు. తాజాగా మదనపల్లె సబ్ కలెక్టర్ ఆఫీస్‌లో ఫైళ్ల దగ్ధం ఘటన అందుకు ఉదాహరణ మదనపల్లి సబ్ కలెక్టర్ ఆఫీసులో అసైన్డ్ భూములు, 22 ఎ భూముల వివరాలు ఉన్న ఫైల్స్ తగలబడ్డాయి. ఇది అగ్నిప్రమాదం అని చెప్పే ప్రయత్నం చేస్తున్నారు. కానీ అనేక అనుమానాలు ఉన్నాయి. ఉదయం విషయం తెలిసిన వెంటనే హుటాహుటీన డీజీపీని అక్కడికి పంపాను. విచారణ వేగవంతం చేయాలని ఆదేశించాను. మదనపల్లి ఘటన చూశాక... అడ్మినిస్ట్రేషన్ ఎలా ఉంది.. ఎంత పతనం అయ్యిందనేది స్పష్టం అవుతోంది. వ్యవస్థలు, అధికారుల్లో ఒక నిర్లిప్తత వచ్చింది. అందుకే అధికారులకు గట్టి ఆదేశాలు ఇచ్చి ఉరుకులు పెట్టించానని సీఎం చంద్రబాబు చెప్పారు.

## చట్ట ప్రకారం శిక్షిద్దాం

రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ విషయంలో చాలా గట్టిగా ఉంటాం. ఇందులో ఎవరికీ ఎటువంటి అనుమానం లేదు. ఏ పార్టీ వాళ్లు అయినా సరే లా అండ్ ఆర్డర్ తమ చేతుల్లోకి తీసుకుంటే మాత్రం సహించేది లేదు. మన వైపు నుంచి ఎవరైనా చిన్న తప్పు చేసినా ఉపేక్షించేది లేదు. రాష్ట్రంలో గత ప్రభుత్వం నుంచి వారసత్వంగా వచ్చిన హింసను తుదముట్టించాలి. జీరో క్రైం ఉండాలి. తప్పు చేసినవారిని చట్ట ప్రకారం శిక్షిద్దాం. అంతే తప్ప రాజకీయ కక్ష సాధింపులు వద్దు. ప్రభుత్వ ఇమేజ్ దెబ్బతినేలా ఒక్కరు కూడా వ్యవహరించవద్దు. మూడు పార్టీల ఎమ్మెల్యేలు, నేతలు ఈ విషయంలో స్పష్టంగా ఉండాలని చంద్రబాబు అన్నారు.

## చేసిన మంచి ప్రజలకు వివరించాలి

నెల రోజుల పాలనలోనే సంక్షేమ పథకాలు ప్రారంభించాం... చేసిన పనులు ప్రజలకు వివరించాలి. భవిష్యత్‌లో ఏం చేస్తామో వారికి చెప్పి నమ్మకం కల్పించాలి. ప్రతి నెలా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మంత్రులు పింఛన్ల పంపిణీలో పాల్గొనాలి. పవన్‌కళ్యాణ్ కోరినట్లుగా డొక్కా సీతమ్మ క్యాంటీన్ ఏర్పాటు చేస్తాం. గత ప్రభుత్వ నిర్వాకం వల్ల రోడ్లు దారుణంగా ఉన్నాయి. పెద్ద ఎత్తున మరమ్మతులు చేయాల్సిన అవసరం ఉంది. ముందు గుంతలు పూడ్చే పని చేపట్టాల్సిన అవసరం ఉంది. దీనికి రూ.250 నుంచి రూ.300 కోట్లు ఖర్చు అవుతుంది. కాస్త వర్షాలు తగ్గిన వెంటనే దీనిపై దృష్టిపెడదామని సీఎం చంద్రబాబు చెప్పారు.

## మూడు పార్టీలు కలిసి పనిచేయాలి

ఇటీవలి ఢిల్లీ పర్యటనలో రాష్ట్ర పరిస్థితులు కేంద్రానికి వివరించాం. రాష్ట్రానికి సాయం చేసే విషయంలో వాళ్లు సానుకూలంగా ఉన్నారు. మూడు పార్టీల నేతలు కలిసి పనిచేయాలి.ఎవరి సెంటిమెంట్ దెబ్బతినకుండా చూడాలి.

ఉచిత ఇసుక ఇచ్చాం... దాన్ని సక్రమంగా అమలు అయ్యేలా చూడాలి. మనపై ఇసుక విషయం లో చిన్న విమర్శ రాకుండా ఉండాలి. ఈ విషయంలో మళ్లీ మళ్లీ చెపుతున్నా మన పార్టీ నేతలు ఎవరు ఈ విషయంలో వేలు పెట్టినా అంగీకరించేది లేదు. ఉచిత ఇసుక విధానం పక్కాగా అమలు కావాలి. క్వారీల్లో ఇసుక తవ్వకం, రవాణా ఖర్చులు, సీనరేజ్ మాత్రమే వసూలు చేస్తాం. ఈ విషయంలో మూడు పార్టీల కార్య కర్తలు, నేతలు చేతులు పెట్టొద్దని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు.

## భారీ కాన్వాయ్‌లతో ప్రజలకు ఇబ్బందులు కలిగించొద్దు

మనది ప్రజా ప్రభుత్వం... డాబు, దర్పం, అహంకారం వద్దు. సింపుల్‌గా ఉందాం...ప్రజలతో కలిసి పనిచేద్దాం. నా కోసం ట్రాఫిక్ నిలపవద్దు అని అధికారులకు చెప్పాను. ఈ విషయంలో ట్రాఫిక్ చూసుకుని ఎప్పటికప్పుడు ఆరా తీస్తున్నాను. మంత్రులు, ఎమ్మెల్యేలు కూడా అది పాటించాలి. సైరన్లు, భారీ కాన్వాయ్‌లు, హడావుడితో ప్రజలకు అసౌకర్యం కలగకూడదు. ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలిగించకూడదని సీఎం చంద్రబాబు చెప్పారు.

## 2029లో గెలుపే లక్ష్యంగా..

అసెంబ్లీలో క్వశ్చన్ అవర్‌ను ఎమ్మెల్యేలు అంతా సద్వినియోగం చేసుకోవాలి. ఉదయం 9 నుంచి 10 వరకు ప్రశ్నోత్తరాలు జరిగేలా చూద్దాం. ఎమ్మెల్యేల నుంచి ప్రభుత్వానికి సూచనలు రావాలి... క్షేత్రస్థాయి పరిస్థితులు మా దృష్టికి తీసుకురండి. 2029 ఎన్నికల్లో గెలవాలి అనే లక్ష్యంతో నేటి నుంచే మీరు అంతా పని చేయాలి.

వికసిత్ భారత్ విజన్-2047 అని ప్రధాని అన్నారు.మనం వికసిత్ ఆంధ్రప్రదేశ్ అని విజన్ సిద్ధం చేస్తున్నాం. మీ నియోజకవర్గ అభివృద్ధికి కూడా ఒక ప్లాన్ సిద్ధం చేసుకోండి. ప్రణాళికతో పనిచేస్తే మంచి ఫలితాలు వస్తాయని సీఎం చంద్రబాబు అన్నారు.



చైతన్యరథం

# జనం గట్టిగా బుద్ధిచెప్పినా జగన్ మారలేదు



- ఇంకా తానే సీఎం అనుకుంటున్నాడు
- వ్యక్తిగత గొడవలకు రాజకీయ రంగు
- అవాస్తవ ప్రచారంతో రాజకీయ కుట్ర
- ధ్వజమెత్తిన డిప్యూటీ సీఎం పవన్

అమరావతి(చైతన్యరథం): వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అసెంబ్లీ సమాశాలకు ముందు.. సమావేశాల్లో చేసిన రచ్చ, ఆయన ఓవరాక్షన్‌పై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తీవ్ర స్థాయిలో స్పందించారు. ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్పినా జగన్‌కు ఇంకా తత్వం బోధపడినట్లు లేదని అగ్రహం వ్యక్తం చేశారు. కూటమి శాసనసభ పక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ... జగన్ తీరును తీవ్రంగా తప్పుబట్టారు. నెల రోజుల్లోనే ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నారని ఆక్షేపించారు. గ్రూపు తగాదాల్లో జరిగిన హత్యకు రాజకీయ రంగు పులిమి అవాస్తవాలు ప్రచారం చేస్తూ కుట్రలకు తెరలేపుతున్నారని విమర్శించారు. సభలోకి వచ్చే ముందు పోలీసులతో గొడవ పడటం, గవర్నర్ ప్రసంగానికి అడ్డు తగలాలంటూ ఎమ్మెల్యేలను రెచ్చగొట్టడం జగన్ అహంకార ధోరణికి నిదర్శనమన్నారు. ఎల్లకాలం అధికారంలో కొనసాగుతామనే భ్రమ నుంచి ప్రజలు బయట పడేసినా ఇంకా తనే సీఎం అనుకుంటున్నారేమోనని ఎద్దేవా చేశారు. రాష్ట్రాభివృద్ధి కోసం సీఎం చంద్రబాబు ఎలాంటి నిర్ణయం తీసుకున్నా... తాను, జనసేన పార్టీ నూటికి నూరు శాతం సహకరిస్తుందని స్పష్టం చేశారు.

# ఐదు రోజులు అసెంబ్లీ సమావేశాలు

## బీఏసీ సమావేశంలో నిర్ణయం



అమరావతి(చైతన్యరథం): ఏపీ అసెంబ్లీ సమావేశాలను ఐదు రోజుల పాటు నిర్వహించబోతున్నారు. ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ ప్రసంగం ముగియగానే సభ వాయిదా పడింది. ఆ వెంటనే స్పీకర్ అయ్యన్నపాత్రుడు అధ్యక్షతన బీఏసీ సమావేశం జరిగింది. బీఏసీ సమావేశానికి సీఎం చంద్రబాబు, శాసన సభా వ్యవహారాల మంత్రి పయ్యావుల కేశవ్‌తో పాటు జనసేన నుండి నాదెండ్ల మనోహర్, బీజేపీ నుండి విష్ణుకుమార్ రాజు హాజరయ్యారు. అసెంబ్లీ సమావేశాలు ఐదు రోజుల పాటు నిర్వహించాలని బీఏసీ సమావేశంలో నిర్ణయించారు. ఈ నెల 26వరకు అసెంబ్లీ జరగనుంది. గత ప్రభుత్వ హయాంలో శాంతి, భద్రతలు, మద్యం, అర్థిక శాఖలకు సంబంధించిన అంశాలపై శ్వేతపత్రాలు విడుదల చేయబోతున్నారు. గత 5 సంవత్సరాల్లో ఆయా శాఖల్లో జరిగిన విధ్వంసం అసెంబ్లీ సాక్షిగా ప్రజలకు వివరించబోతున్నారు. వీటిపై చర్చించనున్నారు.

గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాల తీర్మానంపై మంగళవారం అసెంబ్లీలో చర్చ జరగనుంది. గతంలో వైసీపీ తెచ్చిన వివాదాస్పద ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు బిల్లును సభలో ప్రవేశపెట్టబోతున్నారు. ఇలావుంటే అసెంబ్లీలో చర్చించాల్సిన అంశాలపై చర్చించేందుకు బీఏసీ సమావేశానికి రావాలని వైసీపీకి సమాచారం ఇచ్చినా ఆ పార్టీ సభ్యులు గైర్హాజరయ్యారు.

# రైతులందరికీ బీమా అమలు కావాలి

- విపత్తు సమయాల్లో రైతులకు న్యాయం జరగాలి
- గత ప్రభుత్వంలో బీమా వ్యవస్థను ఛిన్నాభిన్నం చేశారు
- ఉత్తమ బీమా విధానాన్ని తీసుకురావాలి
- అధికారులతో సమీక్షలో మంత్రుల ఆదేశం
- సమీక్షలో పాల్గొన్న మంత్రులు అచ్చెన్నాయుడు, పయ్యావుల కేశవ్, నాదెండ్ల మనోహర్



అమరావతి (చైతన్యరథం): రాష్ట్ర వ్యాప్తంగా రైతులందరికీ బీమా అమలు చేయాలని, విపత్తు సమయాల్లో రైతులకు న్యాయం జరగాలని అధికారులను రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, అర్థిక మంత్రి పయ్యావుల కేశవ్,పౌర సరఫరాలశాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ఆదేశించారు. పంటల బీమాపై ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఏర్పాటు చేసిన మంత్రుల కమిటీలో అచ్చెన్నాయుడు,కేశవ్, మనోహర్ సభ్యులుగా ఉన్న విషయం తెలిసిందే. పంటల బీమాపై వ్యవసాయ, ఉద్యానశాఖ ఉన్నతాధికారులతో సోమవారం మధ్యాహ్నం సచివాలయంలో ముగ్గురు మంత్రులు సమీక్షా సమావేశం నిర్వహించారు. పంటల బీమాలకు కేంద్ర ప్రభుత్వం సూచించిన విధానాల్లో ఉత్తమ విధానాన్ని అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. గత వైసీపీ ప్రభుత్వంలో బీమా వ్యవస్థను ఛిన్నాభిన్నం చేశారని, ప్రీమియం చెల్లింపులు జరగలేదన్నారు. విపత్తు సమయాల్లో రైతులకు న్యాయం జరిగేలా బీమా అమలు కావాలని సూచనలు చేశారు. దిగుబడిని బట్టి, వాతావరణ పరిస్థితులను బట్టి బీమా అమలుకు ఉన్న అవకాశాలపై సంబంధిత అధికారులతో చర్చించారు. బీమా అమలు, క్లైమ్‌లు తదితర అంశాలపై సుదీర్ఘంగా చర్చించి నివేదికను రాష్ట్ర ముఖ్యమంత్రికి పంపించారు.

వైసీపీ ప్రభుత్వంలో మామిడి రైతులకు బీమా అమలు చేయలేదని, తిరిగి ఈ ప్రభుత్వంలో మామిడి రైతులకు బీమా అమలు చేసే అవకాశాలపై దృష్టి సారించాలని అధికారులకు మంత్రులు సూచించారు. ఈ సమీక్షలో వ్యవసాయ శాఖ ముఖ్య కార్యదర్శి బుడితి రాజశేఖర్, ఉద్యాన, మత్స్య శాఖల కార్యదర్శి అహ్మద్ బాబు, వ్యవసాయ శాఖ కమిషనర్ ఢిల్లీ రావు, ఉద్యాన శాఖ కమిషనర్ కె.శ్రీనివాసులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# హాయ్ జగన్.. రఘురామ పలకరింపు



- భుజంపై చెయ్యి వేసి మరీ మాటలు
- రోజూ అసెంబ్లీకి రావాలని కోరిన వైనం
- తప్పకుండా వస్తానని బదులిచ్చిన జగన్
- అసెంబ్లీలో తొలిరోజు ఆసక్తికర సంఘటన

అమరావతి(చైతన్యరథం): ఏపీ అసెంబ్లీ సమావేశాలు సోమవారం ప్రారంభం కాగా, అసెంబ్లీ హాల్‌లో తొలిరోజు ఆసక్తికర ఘటన చోటు చేసుకుంది. జగన్‌పై ప్రతిరోజు విమర్శలు గుప్పించే టీడీపీ ఉండి ఎమ్మెల్యే రఘురామకృష్ణరాజు.. వైసీపీ అధినేత జగన్ భుజంపై చెయ్యి వేసి మరీ మాట్లాడటం అందరినీ ఆశ్చర్యానికి గురి చేసింది. జగన్ అసెంబ్లీ ఆవరణలోకి వచ్చే సమయానికి అప్పటికే అక్కడ ఉన్న రఘురాజు... 'హాయ్ జగన్' అని పలుకరించారు. జగన్ వద్దకు వెళ్లి మరీ పలకరించారు. సభలో ప్రతిపక్షం లేకపోతే ఎలా..రోజూ అసెంబ్లీకి రా జగన్ అని రఘురామ కోరగా.. 'రెగ్యులర్‌గా వస్తాను...మీరే చూస్తారుగా' అని జగన్ బదులిచ్చారు. జగన్ చేతిలో చేయి వేసి మరీ రఘురామ మాట్లాడటం ఆసక్తిని రేకెత్తించింది. అసెంబ్లీకి ప్రతిరోజూ వస్తే బాగుంటుందని మరోసారి జగన్‌కు సూచించారు. అంతటితో రఘురామ ఆగకుండా, అటుగా వెళుతున్న అర్థిక , శాసనసభా వ్యవహారాల మంత్రి పయ్యావుల కేశవ్‌ను చూసి..తనకు జగన్ పక్కనే సీటు కేటాయించాలని కోరారు. తప్పని సరిగా అంటూ నవ్వుకుంటూ కేశవ్ అక్కడి నుంచి వెళ్లిపోయారు. వైసీపీ ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు అందరూ కూడా రఘురామకు విష్ చేసి వెళ్లడం ఆసక్తికరంగా అనిపించింది. తరువాత మీడియా ప్రతినిధులు ఈ విషయమై రఘురామను కదపగా.. అసెంబ్లీకి ప్రతి రోజు రావాలని జగన్‌కు చెప్పానని వివరించారు. జగన్ పక్క సీటును మీరు ఎందుకు కోరుకుంటున్నారని మీడియా ప్రశ్నించగా... మజా ఉంటుందని అని రఘురామ బదులిచ్చారు.





ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని ఉండవల్లిలోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసిన హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ.



పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలకు సోమవారం సైకిల్‌పై వెళుతున్న విజయనగరం టీడీపీ ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు.

చైతన్యరథం

# అసెంబ్లీ వద్ద జగన్ రచ్చ!

- నల్ల కండువాలతో, సేవ్ డెమోక్రసీ ప్లకార్డులతో హల్‌చల్
- అడ్డుకున్న పోలీసులపై చిందులు
- ఏక వచనంతో సంబోధిస్తూ బెదిరింపులు
- ఇన్నాళ్లకు ప్రజాస్వామ్యం గుర్తొచ్చిందా అని నవ్వుకున్న జనం



అమరావతి(చైతన్యరథం): అసెంబ్లీ సమావేశాల తొలిరోజు సోమవారం జగన్‌రెడ్డి రచ్చరచ్చ చేశారు. వైసీపీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో కలిసి మెడలో నల్ల కండువాలతో సేవ్ డమోక్రసీ అని రాసిఉన్న ప్లకార్డులతో అసెంబ్లీకి వచ్చిన జగన్‌ను చూసి.. ఇన్నాళ్లకు ఆయనకు ప్రజాస్వామ్యం గుర్తుకు వచ్చిందా అని జనం నవ్వుకున్నారు. పోలీసు అధికారులను బెదిరిస్తున్నట్లుగా చేసిన వ్యాఖ్యలు అందరినీ విస్మయానికి గురి చేసాయి. వైసీపీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను అసెంబ్లీ గేటు వద్ద పోలీసులు అడ్డుకుని వారి చేతుల్లో ఉన్న ప్లకార్డులు, పేపర్లు లాక్కుని చింపేయటంతో జగన్‌రెడ్డి కోపంతో రగిలిపోయి చిందులు తొక్కారు. పోలీస్ అధికారులను పేరు పెట్టి సంబోధిస్తూ.. మధుసూధన రావు గుర్తు పెట్టుకో ఎల్లకాలం ఇదే మాదిరి ఉండదు, ప్రజాస్వామ్యంలో ఉన్నాం మనం, మీ పోలీసు టోపీ మీద ఉన్న సింహాలకు అర్థమేమిటో తెలుసా? అధికారంలో ఉన్న వాళ్లకు సలాం కొట్టడం కాదు అంటూ గొంతు పెద్దగా చేసుకుని జగన్ చేసిన బెదిరింపులు చూసి జనం ఈసడించుకున్నారు. ఇలా చేయటం ప్రజాస్వామ్యాన్ని కాపాడినట్లా అని ప్రశ్నిస్తున్నారు. జగన్ ఒక్కసారి తన ఐదేళ్ల పాలనపై ఆత్మ పరిశీలన చేసుకోవాలంటున్నారు. ఐదేళ్లు ముఖ్యమంత్రిగా ఉన్న జగన్ పోలీసులను బెదిరించడం అంటే వ్యవస్థలపై దాడి చెయ్యడంగానే భావించాలి. గత ఐదేళ్లల్లో జగన్ వ్యవస్థలకు ఏ మాత్రం స్వేచ్ఛ, స్వాతంత్ర్యం ఇచ్చారో రాష్ట్ర ప్రజలందరికీ తెలిసిన విషయమే. అధికారం పోగానే హక్కులు గుర్తుకొచ్చిన జగన్ కు అధికారంలో ఉన్నాళ్ళ బాధ్యత గుర్తు రాలేదా? మీడియా స్వేచ్ఛను హరించి, వ్యవస్థల స్వాతంత్ర్యాన్ని కాలరాసి, ప్రతిపక్షాల హక్కులకు కళ్లెం వేసి నియంతలా పాలన సాగించిన జగన్ నేడు.. అసలేమీ జరగకుండానే ప్రజాస్వామ్యం అంటూ గొంతు చించుకోవడం వింతల్లోకెల్లా వింత. పోలీస్ వ్యవస్థను తన చేతిలో ఆయుధం కింద ఉపయోగించి గత ఐదేళ్ళ రాష్ట్రంలో జగన్ సాగించిన దమనకాండను జనం మర్చిపోలేదు. దాని ఫలితమే నేడు జగన్‌కు దక్కిన అవమానకర ఓటమి. అధికారం శాశ్వతం కాదు అనే విషయాన్ని విస్మరించిన జగన్.. వ్యవస్థలను పూర్తిగా నిర్వీర్యం చేసి గతంలో హత్యా రాజకీయాలను ప్రోత్సహించాడు. నేడు సాధారణ హత్యలను కూడా రాజకీయ హత్యలుగా చిత్రీకరించే ప్రయత్నం చేస్తూ ప్రజల ముందు నవ్వులపాలవుతున్నాడు. 151 సీట్లతో అధికారాన్ని కట్టబెట్టిన జనమే 11 సీట్లకు పరిమితం చేసి ప్రతిపక్ష హోదా కూడా ఇవ్వకపోయినా జగన్ మాత్రం తన శవ రాజకీయాలను మానుకోవడం లేదు. అలాగే తాను చెప్పిందే న్యాయం అన్నట్టుగా జగన్ వ్యవహరిస్తున్న తీరు రాజకీయాలను మరింత దిగజారుస్తోంది. గతంలో రాజధానికి భూములిచ్చిన రైతులకు కనీసం తమకు జరిగిన అన్యాయానికి నిరసన తెలిపే ప్రాథమిక హక్కును నిరాకరించిన జగన్ కు ప్రజాస్వామ్య విలువలు గురించి ప్రశ్నించే నైతిక హక్కు ఉంటుందా? తన అక్క పట్ల అమానుషంగా ప్రవర్తించిన వైసీపీ కార్యకర్తలను అడ్డుకున్న 15 ఏళ్ళ అమర్నాథ్ అనే బీసీ బాలుడిని వైసీపీ మూకలు పెట్రోల్ పోసి కాల్చి చంపినప్పుడు ఏ మాత్రం స్పందించని జగన్‌కు ఇప్పుడు శాంతి భద్రతలపై మాట్లాడే అర్హత ఉందా? ఇలా చెప్పుకుంటూ పోతే జగన్ పాలనలో దళితులు, బీసీలపై జరిగిన దురాగతాలకు అంతే లేదు. అంతెందుకు దళిత డ్రైవర్‌ను హత్య చేసి డోర్ డెలివరీ చేసిన వైసీపీ ఎమ్మెల్సీని వెంటబెట్టుకుని ఊరేగి, నేడు అతడి చేతుల్లోనే సేవ్ డెమోక్రసీ ప్లకార్డు పెట్టి అసెంబ్లీ ముందు జగన్ చేసిన హడావుడి చూసి ప్రజాస్వామ్యమే తనకు పట్టిన దుర్గతి చూసి సిగ్గుతో తలదించుకుంటోంది. సొంత పార్టీ ఎమ్మెల్సీ అనంత బాబు, ఎంపీ అవినాష్ రెడ్డి మీద హత్యారోపణలు వచ్చినప్పటికీ వారి పై ఎటువంటి చర్యలు తీసుకోకుండా ఇదే పోలీసులను అడ్డుపెట్టుకుని జగన్ వారిని చట్టం నుంచి కాపాడుకున్న మాట వాస్తవం కాదా? ఐదేళ్లలో పోలీస్ వ్యవస్థను అడ్డుపెట్టుకుని బాధితులనే నిందితులుగా మార్చిన ఘనత జగన్ సొంతం. అప్పుడు చట్టాలను వైసీపీ చుట్టాలుగా మార్చిన జగన్ ఇప్పుడు పోలీస్ వ్యవస్థను హెచ్చరించడం శోచనీయం.

## ఈ సారి 11 లో 1 మాయమవుతుంది!

- పులివెందుల ఎమ్మెల్యేకి ఇంకా తత్వం బోధపడలేదు
- అధికారం పోయిందనే బాధ, అక్రమార్జన ఆగిందనే ఆవేదన
- నిరాశ, నిస్పృహలో కూరుకుపోయి మతిలేని మాటలు
- జగన్‌కు లోకేష్ కౌంటర్



అమరావతి(చైతన్యరథం): జగన్‌రెడ్డి తీరుపై రాష్ట్ర విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ ఘాటుగా స్పందించారు. ఎక్స్ వేదికగా జగన్‌కు గట్టిగా కౌంటర్ ఇచ్చారు. పులివెందుల ఎమ్మెల్యే వైఎస్ జగన్‌కి ఇంకా తత్వం బోధ పడినట్లు లేదు. 40 రోజుల ప్రభుత్వంలో మేం భయంతో ఉండడం కాదు...ప్రజల పట్ల, రాష్ట్రం పట్ల బాధ్యతతో ఉన్నాం. మీరే ఇంకా భ్రమల్లో ఉన్నారు అని తెలుసుకోండి. మీ మాటల్లో, చేష్టల్లో, కుట్రల్లో అడుగడుగునా అధికారం దూరం అయ్యిందనే మీ బాధ కనిపిస్తోంది. అక్రమార్జన ఆగిపోయిందనే ఆవేదన కనిపిస్తోంది. ఫేక్ రాజకీయం పండడం లేదనే ఫ్రస్టేషన్ కనిపిస్తోంది. ఉనికి చాటుకోలేక పోతున్నామనే నిస్పృహ కనిపిస్తోంది. ప్రజల్లో ప్రభుత్వానికి మంచి పేరు వస్తోందనే ఉక్రోషం కనిపిస్తోంది. జగన్... ప్రతిపక్ష హోదా కూడా రాని స్థాయి ఓటమి కట్టబెట్టింది ప్రజలు. దానికి కారణాలు ఇప్పటికైనా తెలుసుకోండి... వాస్తవాలు అంగీకరించండి. తాను పట్టిన కుందేలుకు మూడే కాళ్లు అన్న చందంగా ఉంటే మొన్న ఎన్నికల్లో 151లో 5మాయం అయ్యింది... ఇప్పుడు 11లో ఒకటి మాయం అవుతుంది. శిశుపాలుడు ఎవరో... ఎవరి పాపం పండిందో మొన్న ప్రజలే తేల్చి చెప్పారు. 5 ఏళ్లపాటు మీరు సాగించిన విధ్వంసాన్ని 40 రోజుల్లోనే మా కూటమి ప్రభుత్వం తుడిచెయ్యలేదంటూ మీరు చేసే విష ప్రచారం ప్రజామోదం పొందదు. ఇక భయం గురించి అంటారా... ప్రజలు నిండు మనసుతో ఆశీర్వదించిన మాకెందుకు భయం? ఎవరిని చూసి భయం? మీ తీరు చూస్తుంటే... మొన్నటి ఓటమి భయం మిమ్మల్ని తీవ్రంగా వెంటాడుతున్నట్లు స్పష్టంగా కనిపిస్తోందని లోకేష్ అన్నారు.

## ఏసీగా శాంతి నియామకంపైనే ఆరోపణలు

**- విచారణ జరుగుతోందన్న మంత్రి ఆనం**



అమరావతి: దేవాదాయశాఖ అసిస్టెంట్ కమిషనర్‌గా శాంతి నియామకంపైనే ఆరోపణలు ఉన్నాయని, వాటిపై విచారణ జరుగుతోందని దేవాదాయ శాఖ మంత్రి అనం రామనారాయణరెడ్డి తెలిపారు. అసెంబ్లీ లాబీలో సోమవారం చిట్ చాట్‌గా ఆయన మాట్లాడారు. ఆమె నియామకం అక్రమమని తేలితే బాధ్యులపై చర్యలు తప్పవని హెచ్చరించారు. శాంతి నియామకం జరిగినప్పుడు ఐపీఎస్ అధికారి పీఎస్సార్ ఆంజనేయులు ఏపీపీఎస్సీలో కీలకంగా ఉన్నారని, ఒక వేళ నియామకంలో తప్పులు జరిగితే ఆయన కూడా బాధ్యులవుతారని అన్నారు. శాఖాపరమైన విచారణ ముగిసి, తగిన ఆధారాలు సేకరించాక ఏపీపీఎస్సీని వివరణ కోరతామన్నారు. శాంతి విశాఖలో బాధ్యతలు నిర్వర్తిస్తున్నప్పుడు వివాదాస్పద చర్యలకు పాల్పడినట్లు ఫిర్యాదులు ఉన్నాయని వెల్లడించారు. ప్రేమ సమాజం, ఇతర భూముల విషయంలో ఆమెపై ఉన్న అనేక ఆరోపణలపైనా విచారణ జరుగుతోందని అనం తెలిపారు.విశాఖ భూదందా వివాదాల్లో శాంతితో పాటు సుభాష్‌రెడ్డి పాత్ర కూడా ఉన్నట్లు వచ్చిన ఫిర్యాదులపైనా విచారణ జరుగుతోందన్నారు. అన్ని ఆధారాలను ఏదో ఒక రోజు అసెంబ్లీ ముందుంచుతామన్నారు. పులిచింతల ప్రాజెక్టు ముంపు గ్రామాల్లో 48 ఆలయాలు పునర్నిర్మాణం చేయాల్సి ఉందని, ఇందుకు రూ.36 కోట్ల పరిహారం నిధులు సిద్ధంగా ఉన్నాయన్నారు. ఆలయ నిర్మాణాలు జరిగితే నిధులు విడుదల అవుతాయని అనం స్పష్టం చేశారు.

## లోకేష్‌తో బీజేపీ ఎమ్మెల్యేల భేటీ

అమరావతి(చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలో విద్యా, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ ఛాంబర్‌లో బీజేపీ ఎమ్మెల్యేలు, ఆయనకు మధ్య సోమవారం ఆసక్తికర చర్చ జరిగింది.

అసెంబ్లీ సమావేశాల వాయిదా అనంతరం ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్‌తో సహా బీజేపీ ఎమ్మెల్యేలు లోకేష్ ఛాంబర్‌కి వెళ్లి మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం వారు పలు అంశాలపై చర్చించారు. చాలా మంది వైసీపీ నేతలు తమ పార్టీ వైపు చూస్తున్నారని లోకేష్‌కు బీజేపీ నేతలు చెప్పారు. అయినా తాము ఎలాంటి తొందరపాటు నిర్ణయాలు తీసుకోవట్లేదని వెల్లడించారు. ఎన్డీయే కూటమిలో చేరికలపై కూటమి పక్షాల నేతలు కలిసి కూర్చొని మాట్లాడుకుంటే మంచిదని లోకేష్‌కు బీజేపీ ఎమ్మెల్యేలు చెప్పారు. ఈ ప్రతిపాదనపై లోకేష్ హర్షం వ్యక్తం చేశారు. ఇదే సరైన పద్ధతి అని దాన్ని వల్ల కూటమిలోని పార్టీల మధ్య ఎలాంటి భేదాభిప్రాయాలు రాకుండా ఉంటాయని లోకేష్ అన్నారు.

## హారిక భౌతిక కాయం తరలింపులో ఇబ్బందులు

**స్పందించిన మంత్రి లోకేష్**

అమరావతి: అమెరికాలో రోడ్డుప్రమాదంలో తెనాలికి చెందిన పశువైద్యురాలు హారిక మృతి చెందటం పట్ల రాష్ట్ర మంత్రి నారా లోకేష్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. హారిక భౌతికకాయాన్ని స్వస్థలానికి తీసుకొచ్చేందుకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని, సాయం చేయాలని టీడీపీ సోషల్ మీడియా కార్యకర్త స్వాతిరెడ్డి 'ఎక్స్' వేదికగా మంత్రి లోకేష్‌ను కోరారు. ఆ పోస్టుకు స్పందించిన మంత్రి లోకేష్.. హారిక కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. ఆమె భౌతికకాయం త్వరగా స్వస్థలానికి తెప్పించేలా ఎన్నారై టీడీపీ విభాగం కృషి చేస్తోందని వెల్లడించారు.

## జనసేన డిప్యూటీ ఫ్లోర్ లీడర్‌గా నాదెండ్ల

**- చీఫ్‌విప్‌గా లోకం మాధవి**



అమరావతి: ఏపీ అసెంబ్లీలో జనసేన పార్టీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్‌గా రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి, తెనాలి ఎమ్మెల్యే నాదెండ్ల మనోహర్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఇక అసెంబ్లీలో పార్టీ చీఫ్ విప్‌గా నెల్లిమర్ల ఎమ్మెల్యే లోకం నాగ మాధవి, కోశాధి కారిగా భీమవరం ఎమ్మెల్యే పులపర్తి ఆంజనేయులు, కార్యదర్శులుగా విశాఖ సౌత్ ఎమ్మెల్యే చెన్నుబోయిన వంశీకృష్ణ, రాజోలు ఎమ్మెల్యే దేవ వరప్రసాద్ నియమితులయ్యారు. ఈమేరకు అసెంబ్లీ స్పీకర్ అయ్యన్నపాత్రుడికి రాష్ట్ర డిప్యూటీ సీఎం, జనసేనపార్టీ అధ్యక్షుడు పవన్ కల్యాణ్ సమాచారం అందించారు.

చైతన్యరథం

పుణ్యభూమి నా దేశం నమో నమామి

## సంపాదకీయం

# వెంగళప్ప వేషాలు!

[illegible]

### వైసీపీ తోక వంకర..

# చరిత్రహీనుడు.. జగన్!

[illegible]

నీరుకొండ ప్రసాద్

[illegible]

## మాటకు మాట



అధికారం ఎవ్వరికీ శాశ్వతం కాదు: మాజీ ముఖ్యమంత్రి జగన్ వ్యాఖ్య



[illegible]

చైతన్యరథం

# పెద్దిరెడ్డి పాపాల ఫైళ్లు తగలెట్టేశారా?

- మదనపల్లె మంటలపై అనుమానాలు
- సబ్ కలెక్టరేట్‌లో అగ్ని ప్రమాదంపై సీఎం సీరియస్
- వెంటనే హెలికాప్టర్‌లో సంఘటనా స్థలానికి వెళ్లాలని డీజీపీకి ఆదేశం
- ఆదివారం అర్ధరాత్రి వరకు ఆఫీసులోనే తిరుగాడిన ఉద్యోగి
- అదుపులోకి తీసుకున్న పోలీసులు
- ప్రమాదం కాదు.. కావాలని చేసిందే: డీజీపీ
- పెద్దిరెడ్డిపైనే అనుమానాలు: మంత్రి అనగాని



అమరావతి, మదనపల్లె(చైతన్యరథం): అన్నమయ్య జిల్లా మదనపల్లె సబ్ కలెక్టర్ కార్యాలయంలో అగ్ని ప్రమాదం రాష్ట్ర వ్యాప్తంగా సంచలనంగా మారింది. దీనిపై అనేక అనుమానాలు తలెత్తుతున్నాయి. ఇది ప్రమాదవశాత్తూ జరిగింది కాదని, పాపాల పెద్దిరెడ్డి అక్రమాలకు సంబంధించిన ఫైళ్లను దగ్ధం చేసేందుకు ఉద్దేశపూర్వకంగా చేసిన విద్రోహ చర్యగానే భావిస్తున్నారు. వైసీపీ పాలనలో మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కుటుంబీకులు పెద్ద ఎత్తున భూ ఆక్రమణలకు పాల్పడ్డారంటూ ఆరోపణలు వచ్చిన విషయం తెలిసిందే. ఈ రికార్డులు మాయం చేసేందుకే అగ్ని ప్రమాదం సృష్టించారని అనుమానాలు వస్తున్నాయి. ఈ విషయాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సీరియస్‌గా తీసుకున్నారు. అగ్నిప్రమాదమా.. కుట్రపూరితమా అనే అంశంపై విచారణకు సీఎం అదేశించారు. దీనిపై విచారణ కోసం వెంటనే హెలికాప్టర్‌లో సంఘటనా స్థలానికి వెళ్లాలంటూ డీజీపీ ద్వారకా తిరుమలరావును ఆదేశించారు. విచారణలో వెల్లడైన వాస్తవాలను ఎప్పటికప్పుడు తన దృష్టికి తీసుకురావాలని కూడా ఆదేశించారు. డీజీపీతో పాటు సీఐడీ చీఫ్ రవిశంకర్ అయ్యన్నార్ కూడా సంఘటనా స్థలానికి వెళ్లి విచారణ జరిపారు. ఇది ప్రమాద వశాత్తూ జరిగింది కాదని విచారణ అనంతరం డీజీపీ స్పష్టం చేశారు. అదే విధంగా ఈ ఘటనకు సంబంధించి పెద్దిరెడ్డి పైనే అనుమానాలున్నాయని రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్ కూడా చెప్పారు.

ఆదివారం అర్ధరాత్రి మదనపల్లె సబ్ కలెక్టర్ కార్యాలయంలో అగ్నిప్రమాదం జరగడంతో విలువైన రెవెన్యూ రికార్డులు, కంప్యూటర్లు, ఇతర సామగ్రి అగ్నికి ఆహుతయ్యాయి. ఇదే కార్యాలయంలో పనిచేసే గౌతమ్ తేజ అనే ఉద్యోగి కార్యాలయంలో రాత్రి ఒంటిగంట వరకు ఉన్నట్లు సమాచారం. నూతన సబ్‌కలెక్టర్ బాధ్యతలు చేపట్టడానికి కొన్ని గంటల ముందే ఈ ఘటన చోటు చేసుకోవడంపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. నూతన సబ్‌కలెక్టర్



రాకతో తమ భూముల బాగోతం వెలుగులోకి వస్తుందనే భయంతో మాజీమంత్రి పెద్దిరెడ్డి ఈ పని చేయించారనే అనుమానాలు సర్వత్రా తలెత్తుతున్నాయి. మంటలు చెలరేగిన విషయం తెలుసుకుని కార్యాలయ సిబ్బంది.. అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. అగ్నిమాపక కేంద్రం పక్కనే ఉండటంతో హుటాహుటిన అక్కడికి చేరుకుని మంటలను అదుపుచేశారు. అన్నమయ్య జిల్లా కలెక్టర్ శ్రీధర్, జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు, ఏఎస్పీ రాజ్‌కుమార్ ఘటనాస్థలికి చేరుకుని విచారణ చేపట్టారు. ఇదే కార్యాలయంలో పనిచేసే గౌతమ్ అనే ఉద్యోగిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అతడి సెల్‌ఫోన్ స్వాధీనం చేసుకున్నారు. ఈ ప్రమాదంలో 25 అంశాలకు సంబంధించిన ఫైళ్లు దగ్ధమయ్యాయని, వాటిలో అసైన్డ్, 22 ఏ, కోర్టు కేసుల ఫైల్స్, భూముల రీ సర్వే ఫైల్స్ ఉన్నాయని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెప్పారు. కాలిపోయిన ఫైళ్లు ఏంటో గుర్తించేందుకు అధికారులు ప్రయత్నిస్తున్నారన్నారు. షార్ట్ సర్క్యూట్ కారణం కానప్పుడు ఫైర్ ఎలా జరిగిందనేది తేలాల్సి ఉందన్నారు.

ఈ ఘటనపై తొలుత జిల్లా కలెక్టర్‌తో సీఎం చంద్రబాబు ఫోన్‌లో మాట్లాడారు. అదివారం రాత్రి 11:24 గంటలకు ప్రమాదం జరిగినట్లు సీఎంకు జిల్లా అధికారులు వివరించారు. ఈ ఘటనపై సీఎస్, సీఎంవో, ఇంటెలిజెన్స్ చీఫ్, పోలీసు అధికారులతో సీఎం సమీక్ష చేపట్టారు. ఘటనపై జిల్లా అధికారుల సత్వర స్పందన లేకపోవడంపై ముఖ్యమంత్రి ఆరా తీశారు. గౌతమ్ అనే ఉద్యోగి ఆదివారం రాత్రి ఒంటిగంట వరకు కార్యాలయంలో ఉన్నట్లు తెలుస్తోంది.. ఆదివారం ఒక ప్రభుత్వ ఉద్యోగి ఆ సమయం వరకు ఉండడానికి కారణాలు తెలుసుకోవాలని ఆదేశించారు. అతను ఎందుకు వెళ్లాడు? ఏ పని కోసం వెళ్లాడు? అనే వివరాలను చంద్రబాబు అడిగారు. ఘటనా సమయంలో విధుల్లో వీఆర్ఏ ఉన్నాడని అధికారులు వివరించారు. ఘటనా ప్రాంతానికి పోలీసు జాగిలాలు వెళ్లాయా? ఉదయం నుంచి ఏం విచారణ చేశారు అని అధికారులను చంద్రబాబు నాయుడు అడిగారు. ఫోరెన్సిక్ ఆధారాల సేకరణ, ఇతర ఆధారాల సేకరణ విషయంలో జాప్యంపై ముఖ్యమంత్రి ప్రశ్నించారు. ఘటనా సమయంలో విద్యుత్ సరఫరా పరిస్థితిపైనా విచారణ జరపాలని సీఎం ఆదేశించారు. సీసీ కెమెరాల ఫుటేజ్ వెంటనే స్వాధీనం చేసుకోవాలన్నారు. సెల్ ఫోన్ సిగ్నల్ ఆధారంగా ఆ ప్రాంతంలో ఆ సమయంలో సంచరించిన వ్యక్తుల వివరాలు, వారి కాల్ డేటా సేకరించాలని ఆదేశించారు. నేరాలు చేసి సాక్ష్యాలు చెరిపివేయడంలో ఆరితేరిన వ్యక్తులు మొన్నటి వరకు అధికారంలో ఉన్నారని, గతంలో సాక్ష్యాలు మాయం చేసిన ఘటనలను అధికారులు మరిపోకూడదని... ఆ కోణంలో లోతుగా దర్యాప్తు జరపాలని సీఎం ఆదేశించారు. ఘటనపై మినిట్ టు మినిట్ ఏం జరిగింది అనే వివరాలు సమగ్రంగా తన ముందు ఉంచాలని స్పష్టం చేశారు. ఈ అంశంపై ముఖ్యమంత్రి చంద్రబాబు మధ్యాహ్నం మరోసారి సమీక్ష నిర్వహించారు. ఉదయం నుంచి జరుగుతున్న దర్యాప్తులోని అంశాలపై పురోగతిని అధికారులను అడిగి తెలుసుకున్నారు. అధారాల సేకరణలో నిర్లక్ష్యానికి కారకులు ఎవరనే అంశాలపై ముఖ్యమంత్రి అరా తీశారు. గతంలో ఇక్కడ పని చేసి వెళ్లిన అధికారుల ప్రమేయంపైనా దృష్టి పెట్టాలన్నారు. ఇక, ఏపీలో ఎన్డీఏ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పలు ప్రభుత్వ ఆఫీసుల్లో అగ్ని ప్రమాదాలు జరగడం, విజయవాడ కరకట్ట మీద ఫైళ్లు దగ్ధం కావడం వంటి ఘటనలు సంచలనం రేపిన సంగతి తెలిసిందే. ఇటువంటి నేపథ్యంలోనే ఈ మదనపల్లె ఘటనపై సత్వర విచారణ జరపాలని, కారణాలు తేల్చి వివరాలను తనకు అందించాలని డీజీపీని చంద్రబాబు ఆదేశించారు.

## పెద్దిరెడ్డి పైనే అనుమానం

**- మంత్రి అనగాని**



అన్నమయ్య జిల్లా మదనపల్లె సబ్ కలెక్టర్ కార్యాలయంలో అగ్నిప్రమాదం ఘటనను ప్రభుత్వం సీరియస్‌గా తీసుకుందని రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. ఈ ఘటనకు సంబంధించి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, స్థానిక వైసీపీ నేతలపైనే అనుమానం ఉందన్నారు. ఈ కేసులో నిందితులు ఎంతటివారైనా వదిలిపెట్టేది లేదని తేల్చి చెప్పారు. ఆర్డీవో, తహసీల్దార్, ఉద్యోగుల ఫోన్లు సీజ్ చేశామని, అన్ని రెవెన్యూ కార్యాలయాల వద్ద భద్రతను కట్టుదిట్టం చేస్తున్నట్లు మంత్రి వెల్లడించారు. పెద్దిరెడ్డి అవినీతి కప్పిపుచ్చేందుకే ఈ ఘటన జరిగి ఉండొచ్చు. పెద్దిరెడ్డి రూ.వెయ్యి కోట్ల అవినీతి వెలుగులోకి వచ్చాకే ఘటన జరిగింది. మొన్నటివరకు సబ్ కలెక్టరేట్ మొత్తం పెద్దిరెడ్డి నియంత్రణలోనే ఉంది. నిబంధనలకు విరుద్ధంగా భారీగా భూముల కన్వర్షన్ జరిగింది. దీనిపై స్థానిక ఎమ్మెల్యే షాజహాన్ ప్రశ్నించగానే ఈ ఘటన చోటుచేసుకుంది. ఆదివారం ఉద్యోగులు పనిచేయడం ఎందుకు? ఉద్యోగులు సక్రమంగా పనిచేయకపోతే పక్కకు తప్పుకోండి. గత ప్రభుత్వ అవినీతిని కప్పిపుచ్చేలా ఉద్యోగులు సహకరిస్తే చర్యలు తప్పవని మంత్రి అనగాని హెచ్చరించారు.

## పెద్దిరెడ్డి హస్తం: సీపీఐ

సబ్ కలెక్టర్ కార్యాలయంలో కంప్యూటర్లు, కీలక ఫైళ్ల దహనానికి కారణమైన ఉద్యోగులను వెంటనే అరెస్టు చేయాలని సీపీఐ నాయకులు డిమాండ్ చేశారు. అగ్నిప్రమాదం కుట్ర వెనక మాజీ మంత్రి పెద్దిరెడ్డి కుటుంబీకుల హస్తం ఉందని ఆరోపించారు. కేవలం కీలక రికార్డులు ఉన్న విభాగాలు మాత్రమే దగ్ధం కావడంపై సీపీఐ నాయకులు అనుమానాలు వ్యక్తం చేశారు.పుంగనూరు ఎంపీడీవో కార్యాలయంలో రికార్డులు దగ్ధమయిన ఘటన మరువక ముందే మదనపల్లి సబ్ కలెక్టరేట్‌లో కీలక ఫైలు దగ్ధం కావడంపై అనుమానాలు రేకెత్తుతున్నాయన్నారు.

## ఉద్దేశపూర్వకంగా చేసిందే

**- డీజీపీ ద్వారకా తిరుమలరావు**

మదనపల్లి సబ్‌కలెక్టర్ కార్యాలయంలో జరిగిన ఘటన యాక్సిడెంట్ కాదని, ఉద్దేశపూర్వకంగా చేసినట్లుగానే అనిపిస్తోందని డీజీపీ ద్వారకా తిరుమలరావు అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు ఆయన సబ్‌కలెక్టర్ కార్యాలయానికి చేరుకొని, ఘటనపై ఆరా తీశారు. అక్కడి పరిస్థితులను ప్రత్యక్షంగా పరిశీలించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. ఆదివారం రాత్రి సుమారు 11.30 గంటలకు మదనపల్లె సబ్‌కలెక్టర్ కార్యాలయంలో అగ్నిప్రమాదం జరిగింది. 3 గంటల పాటు పరిశీలించిన తర్వాత అది యాక్సిడెంట్ కాదు.. కావాలని చేసినట్లుగానే భావిస్తున్నాం. 22ఏ భూముల రికార్డులున్న గదిలో మంటలు చెలరేగాయి. కీలక దస్త్రాలున్న విభాగంలో ఈ ఘటన చోటుచేసుకోవడం అనుమానాలకు తావిస్తోంది.



ఘటన సమాచారం ఆర్డీవోకు తెలిసింది కానీ, కలెక్టరుకు సమాచారం ఇవ్వలేదు. ఘటన విషయం తెలుసుకున్న సీఐ కూడా ఎస్పీ, డీఎస్పీలకు సమాచారం ఇవ్వకపోవడం అనుమానాలకు తావిస్తోంది. రెవెన్యూ, పోలీసు ఉన్నతాధికారుల అలసత్వం కనిపిస్తోంది. కార్యాలయంలో షార్ట్ సర్క్యూట్ జరిగేందుకు అవకాశమే లేదని విచారణలో తేలింది. ఇక్కడ వోల్టేజ్ తేడాలు లేవని అధికారులు చెబుతున్నారు. ఇదే విషయాన్ని ఫోరెన్సిక్ వాళ్లు కూడా చెప్పారు. సబ్ కలెక్టర్ కార్యాలయం కిటికీ బయట కొన్ని అగ్గిపుల్లలు కనిపించాయి. కార్యాలయం బయట కూడా కొన్ని ఫైళ్లు కాలిపోయాయి. ఇవన్నీ అనుమానాలను మరింత పెంచుతున్నాయి. ఇటీవల సాక్ష్యాలను నాశనం చేసే ఘటనలు కొన్ని జరిగాయి. ఈ నేపథ్యంలో ఆ దిశగానూ దర్యాప్తు ప్రారంభించాం. కేసు దర్యాప్తునకు 10 బృందాలను ఏర్పాటు చేశాం. కేసు సీఐడీకి బదిలీ చేసే అంశంపై మంగళవారం లేదా బుధవారం నిర్ణయం తీసుకుంటాం. ఇది యాక్సిడెంట్ మాత్రం కాదని స్పష్టం చేశారు. దీనిపై ప్రభుత్వం చాలా సీరియస్ గా ఉందన్న ఆయన..పోలీసు శాఖ కూడా దీనిని తీవ్రంగా పరిగణిస్తోందని చెప్పారు. ఎలాంటి సమాచారం ఉన్నా వెంటనే పోలీసులకు అందించాలని డీజీపీ విజ్ఞప్తి చేశారు.

# అబద్ధాలే వైసీపీ అజెండా





- దెయ్యాలు వేదాలు వల్లించినట్లుగా జగన్ మాటలు
- ప్రజాస్వామ్యం గురించి వైసీపీ నేతలు మాట్లాడటమా?
- దమ్ముంటే జగన్‌రెడ్డి బాబాయి హత్యపై ఢిల్లీలో ధర్నాచేయాలి
- కావాలనే వైసీపీ నేతల కవ్వింపు చర్యలు
- మంత్రి గుమ్మడి సంధ్యారాణి మండిపాటు
- టీడీపీ నేతలు సహనంతో ఉండాలని హితవు

అమరావతి (చైతన్యరథం): వైసీపీ నేతలకు అబద్ధాలు ఆడటం వెన్నతో పెట్టిన విద్య అని... దెయ్యాలు వేదాలు వల్లించినట్లు జగన్‌రెడ్డి, ఆ పార్టీ నేతలు మాట్లాడుతున్నారని మంత్రి గుమ్మడి సంధ్యా రాణి ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళగిరిలోని టీడీపీ జాతీయ కార్యాలయంలో ఆమె సోమవారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. డ్రైవర్‌ను చంపి డోర్ డెలి వరీ చేసిన వ్యక్తి కూడా ఏ మాత్రం సిగ్గులేకుండా ప్రజా స్వామ్యాన్ని కాపాడాలంటూ ప్లకార్డులతో అసెంబ్లీ వద్ద నిరసన చేశాడని మండిపడ్డారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చంద్రబాబు ముందుచూపునకు, ఆయన కార్యదక్షతకు ఎన్ని జన్మలెత్తినా ఆయన రుణం తీర్చు కోలేమన్నారు. టీడీపీ జాతీయ ఉపాధ్యక్షురాలు కావలి ప్రతిభా భారతి సోమవారం ప్రజల నుంచి స్వీకరించిన అర్జీలన్నీ కూడా వైసీపీలో జరిగిన అరాచకాలపైనే. గత ఐదేళ్లు అంబేద్కర్ రాజ్యాంగాన్ని తుంగలో తొక్కి... రాజారెడ్డి రాజ్యాంగాన్ని నడిపారు. నేడు సిగ్గులేకుండా రాష్ట్రంలో ప్రజాస్వామ్యం లేదని మాట్లాడుతున్నారు. గవర్నర్ దగ్గరకు వెళ్లి వైసీపీ నేతలు లేఖ ఇవ్వడం, రాష్ట్రపతి పాలన పెట్టాలని కోరడం చూస్తుంటే నవ్వొ స్తోంది. గురివింద గింజ తనకింద ఉన్న నలుపును చూసుకోకుండా మాట్లాడినట్లు వైసీపీ నేతలు మాట్లాడు తున్నారు. దెబ్బలాటకు, కొట్లాటకు ఆద్యులు వైసీపీ నేత లే. సొంత బాబాయి చనిపోయినప్పుడు గవర్నర్ దగ్గర కు వెళ్లి జగన్‌రెడ్డి ఎందుకు అర్జీ ఇవ్వలేదు? వివేకానం దరెడ్డిని గొడ్డలితో నరికి చంపి గుండెపోటు డ్రామాలు ఆడి నేడు ప్రజాస్వామ్యం గురించి సిగ్గులేకుండా మాట్లా డుతున్నారని సంధ్యారాణి ధ్వజమెత్తారు.





## శవం కనిపిస్తే చాలు వాలిపోతాడు

మీ చినాన్న హత్యపై సొంత చెల్లెళ్లు పోరాడుతుంటే ఎందుకు జగన్ రెడ్డి మౌనంగా ఉంటున్నారు. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో ప్రతి రోజూ రాష్ట్రపతి పాలన పెట్టాల్సిన పరిస్థితులే ఉన్నాయి. వ్యక్తిగత కక్షలతో జరి గిన ఘర్షణలను కూడా కూటమికి ఆపాదిస్తూ విమర్శ లు చేస్తున్నారు. వైసీపీ హయాంలో 30 వేల మంది ఆడపిల్లలు కనిపించకుండా పోతే ఒక్క రోజు కూడా జగన్ రెడ్డి ఒక్క మాట మాట్లాడలేదు. నేడు 36 మంది హత్యకు గురయ్యారని పచ్చి అబద్ధాలు చెబుతున్నాడు. చిన్నపిల్లలకు చాక్లెట్ ఇస్తే బయటకు వచ్చినట్లు.. జగన్ రెడ్డికి శవం కనిపిస్తే బయటకు వస్తున్నాడు. ఎవరైనా చనిపోతే.. ఎలా మాట్లాడాలో కూడా జగన్‌రెడ్డికి తెలి యడంలేదు..ఒక సైకోలా నవ్వుతూ బాధితుల వద్ద పథ కాల గురించి మాట్లాడుతున్నాడు. విశాఖలో దళిత డాక్టర్ సుధాకర్‌ను నడిరోడ్డుపై పెడరెక్కలు విరిచి కొట్టి నప్పుడు, ఆయనపై పిచ్చివాడని ముద్ర వేసి ప్రాణాలు కోల్పోయేటా చేసినప్పుడు జగన్‌రెడ్డి ఎందుకు మాట్లాడ లేదు. డాక్టర్ అచ్చెన్న, డాక్టర్ సుధారాణిని ఇబ్బంది పెట్టినప్పుడు ఎందుకు మాట్లాడలేదు? కోడికత్తి శ్రీను, ఓం ప్రతాప్,హనుమాయమ్మ, స్నేహలత, రమ్య, వెంకా యమ్మ, కర్రి శ్రీకాంత్, జర్రి రామకృష్ణ వీళ్లెవరూ జగన్‌కు గుర్తులేదా? ఇలా ఎంతమంది మీ చేతుల్లో హతులు అయ్యారో కదా జగన్‌రెడ్డి.

నిజంగా జగన్‌రెడ్డి ప్రజా స్వామ్యాన్ని కోరుకుంటే మీ చిన్నాన్నను ఎవరు చంపారో తేల్చేందుకు సీబీఐ విచారణకు సహకరించాలి.

సీబీఐ అధికారులు వస్తే బాంబులు వేస్తామన్న వైసీపీ నేతలు ప్రజాస్వామ్యం గురించి మాట్లాడటం చాలా దౌర్భాగ్యమని సంధ్యారాణి దుయ్యబట్టారు.

## కావాలనే వైసీపీ కవ్వింపు చర్యలు

గత ఐదేళ్లు ప్రజాస్వామ్యంలో ఉన్నామా.. బ్రిటీష్ పాలనలో ఉన్నామా అని ప్రజలు ఆవేదనకు లోనయ్యారు. ఎప్పుడు ఈ దుర్మార్గుడి సైకో పాలన పోతుందా అని జనం ఎదురు చూశారు. 164 సీట్లతో కూటమిని గెలిపించుకున్నారు. వైసీపీ నేతల అరాచకా లను వద్దనే ప్రజలు వారి పాలనను పాతిపెట్టారు. టీడీపీ వారికి చంద్రబాబు క్రమశిక్షణ నేర్పించారు. నిజంగా మేము కక్ష సాధింపు చేయాలనుకుంటే మా నాయకుడు కంటి సైగ చాలు. మేము అక్కర్లేదు... వైసీపీ నేతల చేతిలో బాధలకు గురైన కార్యకర్తలే వైసీపీ నేతలకు బుద్ధి చెబుతారు. కాని వైసీపీ నేతలు తప్పు చేశారని మనం తప్పు చేయకూడదని.. ప్రజాస్వామ్యంగా నడుచుకోవాలని మా నాయకుడు మాకు సూచించారని సంధ్యారాణి అన్నారు.

53 రోజులు జైల్లో పెట్టి మా నాయకుడిని ఎంతో ఇబ్బంది పెట్టారు. అయినా మా నాయకుడు హింసకు దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు. వైసీపీ నేతలు కావాలనే కవ్వింపు చర్యలకు దిగుతున్నారు. ఐదేళ్లు బయటకు రాని వ్యక్తి శవం కనిపించగానే బయటకు వచ్చాడు. ఎల్లప్పుడూ మేము పార్టీ ఆఫీసులో ప్రజలు, కార్యకర్తలకోసం అందుబాటులో ఉంటాం. ఎవరికైనా ఇబ్బంది ఉంటే వచ్చి చెప్పాలి. చట్టపరంగా ముందుకు వెళ్తాం. ఎటువంటి ఆవేశాలకు లోనుకావద్దని సంధ్యారాణి సూచించారు.

## ఇది ప్రజాప్రభుత్వం: ప్రతిభా భారతి

శాసనసభ మాజీ స్పీకర్, టీడీపీ జాతీయ ఉపాధ్యక్షురాలు కావలి ప్రతిభా భారతి మాట్లాడుతూ అటు రాయలసీమ నుండి ఇటు శ్రీకాకుళం వరకు ప్రజలు అర్జీలు తీసుకుని వస్తున్నారన్నారు. వాటిని క్షుణ్ణంగా పరిశీలించి సంబంధిత డిపార్ట్‌మెంట్ లకు పంపించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నాం. మా నాయకుడు చంద్రబాబు ప్రజా శ్రేయస్సును కోరుకునే వ్యక్తి.. ఆయన బాటలోనే నాయకులు కార్యాలయంలో అందుబాటులో ఉంటూ. వివిధ సమస్యలపై కార్యాలయానికి వస్తున్న ప్రతి అర్జీని పరిశీలించి ప్రజల సమస్యలకు పరిష్కారం చూపుతున్నాం.

గత ఐదేళ్లలో జగన్‌రెడ్డి ఒక్క అర్జీని కూడా తీసుకోలేదు. ఒక్క రోజు కూడా ప్రజలను కలవలేదు. బయటకు రావాలంటే పరదాలు కట్టుకున్నాడు. పోలీసుల పహారా పెట్టుకున్నాడు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటున్న ప్రజా నాయకుడు ఎవరో ప్రజలే గమనించాలి. ప్రజా ప్రభుత్వం ఏదో ప్రజలే అర్థం చేసుకోవాలని ప్రతిభా భారతి అన్నారు.



## పోలవరానికి నిధులివ్వండి

**- లోక్‌సభలో ఎంపీ కేశినేని చిన్ని**

న్యూఢిల్లీ: ఏపీలో పోలవరం ప్రాజెక్ట్ త్వరగా పూర్తయ్యేందుకు కేంద్రం భారీగా నిధులివ్వాలని విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) కోరారు. సోమవారం లోక్‌సభలో రూల్ 377 కింద పోలవరం ప్రాజెక్ట్ నిధులపై ఎంపీ కేశినేని మాట్లాడారు. పోలవరం నిర్మాణానికి కేంద్రం తగిన నిధులు విడుదల చేయాలని కోరారు. మిషన్ మోడ్ కింద పోలవరం ప్రాజెక్ట్‌ను తిరిగి ట్రాక్‌లోకి తీసుకువచ్చేందుకు ఏపీ ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్న విషయాన్ని లోక్‌సభలో తెలియజేశారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో సివిల్ పనులు 3.84%, భూ సేకరణ పనులు 3.89% మాత్రమే జరిగాయన్నారు. 2019 నాటికి, సివిల్ పనులు 71.93%, భూసేకరణ పునరావాసం పనులు 18.66% పూర్తి అయ్యాయని వివరించారు. పోలవరం ప్రాజెక్ట్ ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి, భవిష్యత్తుకు ప్రాణాధారం అని వెల్లడించారు.

## డీజీపీ గారూ.. అప్పుడో న్యాయం.. ఇప్పుడో న్యాయమా?

- నాగార్జునయాదవ్‌ను వదిలేశారట.. కనుక్కోగలరా?
- టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య ట్వీట్

అమరావతి(చైతన్యరథం): చంద్రబాబు, రేవంత్‌రెడ్డి, నారా లోకేష్ తదితరులపై అనుచిత వ్యాఖ్యలు చేసిన వైసీపీ అధికార ప్రతినిధి నాగార్జున యాదవ్‌ను పోలీసులు అదుపులోకి తీసుకోవడం తెలిసిందే. అయితే ఆయనను పలు అంశాలపై ప్రశ్నించిన పోలీసులు 41ఏ కింద నోటీసులు ఇచ్చి వదిలిపెట్టారు. దీనిపై టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య తీవ్రంగా స్పందించారు. డీజీపీ గారూ గత ప్రభుత్వం, ఇప్పటి ప్రభుత్వం చట్టాల్లో ఏమైనా మార్పులు వచ్చాయా? అని ప్రశ్నించారు. ఇప్పుడు నాగార్జున యాదవ్ చేసిన తప్పులు గతంలో మా పార్టీ వారు చేస్తే విరగ్గొట్టి అరెస్టు చేసే వాళ్లు... మరి అంతకంటే ఘోరంగా వ్యవహరించిన ఆయనను విచారణ చేసి వదిలేశారట... ఓసారి కనుక్కోగలరా? అని ట్వీట్ చేశారు.

## జగన్‌కు ఇంకా తత్వం బోధపడినట్లు లేదు

**ఇంకా తానే సీఎం అనే భ్రమల్లో బతుకుతున్నాడు**

**: బుద్ధా వెంకన్న మండిపాటు**

విజయవాడ (చైతన్యరథం): ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్పినా జగన్‌కు ఇంకా తత్వం బోధపడినట్లు లేదని ఇంకా తానే సీఎం అనే భ్రమల్లో బతుకుతున్నారని టీడీపీ సీనియర్ నేత బుద్ధా వెంకన్న మండిపడ్డారు. మొన్నటి ఎన్నికల్లో ఘోర ఓటమిని చవిచూసిన జగన్‌రెడ్డి... పిచ్చిపట్టిన వాడిలా ప్రవర్తిస్తున్నారని అన్నారు. అసెంబ్లీ రూల్స్‌ను పాటించాలని చెప్పిన పోలీసులను బెదిరించడం సరికాదని, పదవి నుంచి దిగిపోయే సరికి ఎందుకంతలా ఉలికిపాటు పడుతు



న్నావు జగన్‌రెడ్డీ? అని ప్రశ్నించారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా జగన్ తీరును బుద్ధా వెంకన్న ఎండగట్టారు. ఏడాదికి జగన్ లక్ష కోట్లకు పైగా అప్పులు చేశారని, ఐదేళ్ల పాలనలో రూ.5 లక్షల కోట్ల అప్పులు చేసిన జగన్... ఆ డబ్బును రాష్ట్రాభివృద్ధికి ఉపయోగించక పోగా... దోచుకుతిన్నారని మండిపడ్డారు. సంక్షేమం పేరుతో రూ. 10ఇచ్చి మరో చేత్తో రూ. 100 కొట్టేశారని, దోచుకోవడమే లక్ష్యంగా ఐదేళ్ల వైసీపీ పాలన సాగిందన్నారు. ప్రజల్ని మభ్య పెట్టేందుకు అబద్ధాలనే నమ్ముకున్న జగన్... ఓడిపోయినప్పటికి అదే అబద్ధాలు చెబుతూ శవరాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు. తనపై 31 క్రిమినల్ కేసులు పెండింగ్‌లో ఉన్నాయని, ఏ క్షణమైన సీబీఐ తనను అరెస్టు చేస్తుందోనన్న భయం తో జగన్‌లేని మేకపోతు గాంభీర్యాన్నీ ప్రదర్శిస్తున్నారని అన్నారు. బాబాయిని గొడ్డలివేటుతో చంపేసిన జగన్... ఎక్కడ ఆ కేసు తనకు చుట్టుకుంటుందోనని భయపడు తున్నారని, ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో చుట్టూ పరదాలు కట్టుకుని తిరిగిన వ్యక్తి నేడు ప్రైవేటు సెక్యూరిటీ మధ్య బిక్కుబిక్కుమంటూ బతుకుతున్నాడని వెంకన్న ఎద్దేవా చేశారు.

# జగన్ భవిష్యత్తు అంధకారమే

## - మంత్రి డోలా వ్యాఖ్యలు

అమరావతి(చైతన్యరథం): ప్రజలు ప్రజాస్వామ్యాన్ని కాపాడారు కాబట్టే ఇటీవలి ఎన్నికల్లో జగన్ కి ప్రతిపక్ష హోదా కూడా ఇవ్వకుండా వైసీపీని చిత్తుచిత్తుగా ఓడించారని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీబాల వీరాంజనేయ స్వామి అన్నారు. సోమవారం నాడు ఆయన అమరావతిలో మీడియాతో మాట్లాడుతూ.... ఐదేళ్లపాటు రాష్ట్రంలో అరాచక పాలన సాగించిన జగన్ రెడ్డి నేడు మెడలో నల్ల కండువాలు వేసుకుని నిరసన తెలపడం విడ్డూరంగా ఉందన్నారు. అసెంబ్లీలో అరగంట సేపు కూడా కూర్చోకుండా బయటికి వెళ్లి ప్రజాస్వామ్యాన్ని కాపాడండంటూ నిరసన తెలపడం విచిత్రం. ప్రజలు ప్రజాస్వామ్యాన్ని కాపాడబట్టే టీడీపీని గెలిపించి వైసీపీకి ప్రతిపక్ష హోదా కూడా లేకుండా ఓడించారు. కానీ ఇప్పుడు జగన్ మాత్రం ప్రజలు ఇవ్వని ప్రతిపక్ష హోదా తనకు కావాలనడం సిగ్గుచేటు. నలుగురు ఎమ్మెల్యేలను లాక్కుంటే చంద్రబాబు నాయుడికి ప్రతిపక్ష హోదా కూడా లేకుండా పోతుందని నాడు అసెంబ్లీలో మాట్లాడిన మాటలు జగన్ మర్చిపోయారా? జగన్ జీవితమంతా మాట తప్పడం.. మడమ తిప్పడమే. జగన్ భవిష్యత్తు అంతా అంధకారమయమే. అందుకే నల్ల కండువాలతో నిరసన తెలుపుతున్నాడు. ఇకనైనా పిచ్చి ప్రేలాపనలు మాని బాధ్యత గల ప్రజాప్రతినిధిగా సభ సజావుగా



జరిగేందుకు సహకరించాలని డోలా హితవు పలికారు.

## రాష్ట్ర పునర్నిర్మాణంలో కేంద్రం భాగస్వామి కావాలి

- సీఎం చంద్రబాబు విన్నపాన్ని మన్నించి ఆదుకోవాలి
- అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలు వర్తింపచేయాలి
- లోక్‌సభలో చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ల ప్రసాదరావు విజ్ఞప్తి

ఢిల్లీ: రాష్ట్ర పునర్నిర్మాణంలో కేంద్ర ప్రభుత్వం భాగస్వామ్యం కావాలని, సీఎం చంద్రబాబు విన్నపాన్ని మన్నించాలని చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ల ప్రసాదరావు విజ్ఞప్తి చేశారు. తొలివిడత లోక్‌సభ సమావేశాలు సోమవారం ప్రారంభం కాగా ప్రశ్నోత్తరాల సమయంలో స్పీకర్ ఓం బిర్లా ఎంపీకి మాట్లాడే అవకాశం కల్పించారు. ఈ సందర్భంగా దగ్గుమళ్ల పార్లమెంటులో తన వాణిని వినిపించారు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి ఆమడ దూరంలో ఉందని, అన్నిరకాలుగా ఆదుకోవాల్సిన బాధ్యత ఎన్డీయే ప్రభుత్వంపై ఉందని విజ్ఞప్తి చేశారు. ఇప్పటికే సీఎం చంద్రబాబు కేంద్రానికి విజ్ఞప్తి చేసిన విషయాన్ని గుర్తు చేశారు. ఆర్థికంగా సహకారం అందించడంతో పాటు అభివృద్ధి, సంక్షేమ పథకాలను రాష్ట్రానికి వర్తింపజేయాలని కోరారు. గత వైసీపీ ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ జీవనాడి అయిన పోలవరం ప్రాజెక్టును, ఏపీ రాజధాని అమరావతిని నిర్లక్ష్యం చేసిందని, రాష్ట్ర పునర్నిర్మాణం కోసం బడ్జెట్లో నిధులను కేటాయించాలని కోరారు. కేంద్రప్రభుత్వం అన్ని విధాలా ఆదుకుని నవ్యాంధ్ర నిర్మాణానికి సహకరించాలని కోరారు. సానుకూలంగా స్పందించిన కేంద్ర మం త్రి గతంలో రాష్ట్రానికి కేంద్రం నుంచి అందించిన సాయాన్ని లోక్‌సభలో వివరించారు. అదే సమయంలో ఎన్డీయే సర్కార్ అండగా నిలుస్తుందని భరోసా ఇచ్చారు.

## జిడబ్ల్యుటీసిఎస్ స్వర్ణోత్సవ వేడుకలకు రండి

**ఏపీ మంత్రులకు, స్పీకర్‌కు అధ్యక్షుడు కృష్ణ లాం ఆహ్వానం**





వాషింగ్టన్/అమరావతి (చైతన్యరథం): వాషింగ్టన్ లోని తెలుగువాళ్లకు గత 50 సంవత్సరాలుగా సేవలందిస్తున్న గ్రేటర్ వాషింగ్టన్ తెలుగు కల్చరల్ సంఘం (జిడబ్ల్యుటీసిఎస్) ఏర్పాటై 50 సంవత్సరాలు అవుతోంది. ఈ నేపథ్యంలో గోల్డెన్ జూబ్లీ వేడుకలను వాషింగ్టన్ డీసీలో సెప్టెంబర్ 27,28 తేదీల్లో వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు సంఘం అధ్యక్షుడు కృష్ణ లాం తెలిపారు. ఈ వేడుకల్లో భాగంగా పలు సాహిత్య సాంస్కృతిక కార్యక్రమాలతోపాటు, రాజకీయ నాయకులతో ప్రత్యేక కార్యక్రమాలను కూడా ఏర్పాటు చేస్తున్నట్లు కృష్ణ లాం చెప్పారు. ఈ స్వర్ణోత్సవ వేడుకలకు రావాల్సిందిగా పలువురు ప్రముఖులను సంఘం అధ్యక్షుడు కృష్ణ లాం స్వయంగా కలిసి ఆహ్వానించారు. తన ఇండియా పర్యటనలో భాగంగా తెలుగుదేశం పార్టీ నాయకుడు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐటీశాఖ మంత్రి లోకేష్‌ను, రాష్ట్ర హోం మంత్రి అనిత, ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ స్పీకర్ అయ్యన్న పాత్రుడు, జనసేన నాయకుడు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్, టిడిపి ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ, ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్ర, సినిమా దర్శకుడు కొరటాల శివను కృష్ణ లాం కలుసుకుని స్వర్ణోత్సవాలకు రావాల్సిందిగా ఆహ్వానించారు. తెలంగాణలో కూడా పలువురు ప్రముఖులను కలిసి ఈ వేడుకలకు రావాల్సిందిగా ఆహ్వానించినట్లు కృష్ణలాం తెలిపారు.





### పోలవరం ప్రాజెక్టుకు నిధులు కేటాయించండి

**కేంద్రమంత్రిని కలిసిన నిమ్మల, కూటమి ఎంపీలు**

ఢిల్లీ: రాష్ట్రంలో పోలవరం ప్రాజెక్టుకు నిధులు కేటాయించి ప్రాజెక్టును త్వరగా పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టాలని కేంద్ర జలవనరుల మంత్రి సి.ఆర్.పాటిల్‌ను రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, కూటమి ఎంపీలు అభ్యర్థించారు. సోమ వారం న్యూఢిల్లీలో వారు స్వయంగా కేంద్రమంత్రిని కలిశారు. పోలవరం ప్రాజెక్టును కూడా సందర్శించాలని కోరారు. మంత్రిని కలిసిన వారిలో విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పల నాయుడు కూడా ఉన్నారు. విజయనగరం పార్లమెంటు పరిధిలో సాగునీటి ప్రాజెక్టులకు నిధులు కేటాయించి త్వరగా పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టాలని కలిశెట్టి విజ్ఞప్తిచేశారు.



*హర్యానా రాష్ట్ర గవర్నర్ బండారు దత్తాత్రేయని విజయవాడలోని వివంత గ్రాండ్ నందు తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర యాదవ్ మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం గవర్నర్‌ని బీద శాలువాతో సన్మానించి పుష్పగుచ్ఛం అందించారు. వారితో తమకు గల అనుబంధాన్ని ఈ సందర్భంగా నెమరువేసుకున్నారు. వారి వెంట రాష్ట్ర ఆరోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ తదితరులు ఉన్నారు.*

## వైసీపీకి మద్దాలి గిరి రాజీనామా

గుంటూరు: గుంటూరు జిల్లాలో వైసీపీకి షాక్ తగిలింది. మాజీ ఎమ్మెల్యే మద్దాలి గిరిధర్ ఆ పార్టీకి రాజీనామా చేశారు. పార్టీ అధ్యక్షుడు జగన్‌కు రాజీనామా లేఖ పంపారు. వ్యక్తిగత కారణాలతో పార్టీకి నగర అధ్యక్ష పదవికి, పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు పేర్కొన్నారు. 2019 ఎన్నికల్లో టీడీపీ తరపున గుంటూరు పశ్చిమ నుంచి గెలుపొందిన గిరిధర్. ఆ తర్వాత వైసీపీ లోకి వెళ్లారు. 2024 ఎన్నికల్లో వైకాపా టికెట్ వస్తుందని ఆశించి... భంగపడ్డారు. ఆ స్థానం నుంచి విడదల రజినీకి టికెట్ ఇవ్వడంతో ఎన్నికల సమయంలో సైలెంట్‌గా ఉన్నారు. ఉమ్మడి గుంటూరు జిల్లాలో కూటమి క్లీన్ స్వీప్ చేయడంతో గిరిధర్ ఇన్ని రోజులుగా బయటకు రాలేదు. ఇప్పుడు పార్టీని వీడారు.



# గోదావరికి వరద ఉధృతి

ధవళేశ్వరం: ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలతో గోదావరికి వరద నీరు పోటెత్తుతోంది. దీంతో భద్రాచలం వద్ద రెండో ప్రమాద హెచ్చరిక కొనసాగుతోంది. సోమవారం సాయంత్రం 7 గంటల సమయానికి భద్రాచలం వద్ద గోదావరి నీటి మట్టం 49.04 అడుగులకు చేరింది. నీటి మట్టం 53 అడుగులకు చేరితే మూడో ప్రమాద హెచ్చరిక జారీ చేయనున్నారు. వరద ప్రవాహం అంతకంతకూ పెరుగుతుండటంతో అధికారులు అప్రమత్తమయ్యారు. లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రదేశాలకు తరలించారు.

మరోవైపు ధవళేశ్వరం వద్ద గోదావరి ఉధృతి క్రమంగా పెరుగుతోంది. ఇక్కడ మొదటి ప్రమాద హెచ్చరిక కొనసాగుతోంది. గోదావరి నీటిమట్టం 13.3 అడుగులకు చేరి రెండో ప్రమాద హెచ్చరికకు చేరువవుతోంది. ఎగువ నుంచి భారీ మొత్తంలో నీరు వచ్చే అవకాశం ఉండటంతో.. ముందస్తుగా 12 లక్షల క్యూసెక్కుల నీటిని సముద్రంలోకి విడుదల చేస్తున్నారు. పి. గన్నవరం, ఐనవిల్లి, రాజోలు, కొత్తపేట, ముమ్మిడివరం లంకల్లోని గ్రామాలను వరదనీరు చుట్టుముట్టింది. లంక గ్రామాల ప్రజలు పడవలపైనే రాకపోకలు సాగిస్తున్నారు.

# సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

- తాగునీరు కలుషితం కాకుండా చర్యలు తీసుకోవాలి
- ప్రత్యేకాధికారులు సంక్షేమ హాస్టళ్లు తనిఖీ చేయాలి
- క్షేత్రస్థాయి పర్యటనలకు పంచాయతీ కార్యదర్శులు వెళ్ళాలి
- ప్రభుత్వ అధికారులను కోరిన డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి



దర్శి (చైతన్యరథం): వర్షాకాలంలో ప్రబలే సీజనల్ వ్యాధులపై వైద్య, ఆరోగ్య, పంచాయతీ, మున్సిపల్ సిబ్బంది కలసి కట్టుగా సమన్వయంతో పనిచేయాలని దర్శి నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి కోరారు. దర్శి టౌన్‌లో సోమవారం సీజనల్ వ్యాధులపై జరిగిన సమావేశంలో ఆమె ప్రభుత్వ అధికారులతో మాట్లాడారు. ఈ సందర్భంగా గొట్టిపాటి లక్ష్మి మాట్లాడుతూ... ప్రస్తుత వాతావరణ పరిస్థితుల్లో డెంగ్యూ, డయేరియా, మలేరియా వ్యాధులు ప్రబలే అవకాశం ఎక్కువగా ఉందని దీనిపై ముందస్తు చర్యలు తీసుకోవాలని చర్చించారు.

ముఖ్యంగా పట్టణంలో మురుగునీరు నిల్వ వుండే ప్రాంతాల్లో ఆయిల్‌బాల్స్ వేసి దోమల పెరుగుదలను అరికట్టాలన్నారు. మంచినీటి పైపులైన్ల లీకేజీలను గుర్తించి మరమ్మత్తులు చేపట్టాలన్నారు. దర్శి శివారు కాలనీల్లో డ్రైనేజి వ్యవస్థ సక్రమంగా లేదని, కొన్ని హోటళ్లలో ముందురోజు మాంసాహారాలను ఫ్రిజ్‌లలో పెట్టి మరుసటి రోజు వండి పెడుతున్నారని, వాటిపై నగర పంచాయతి అధికారులు తనిఖీలు చేసి అటువంటి హోటళ్లపై చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామాల్లో పారిశుధ్య నిర్వహణ అధ్వాన్నంగా ఉందని, ప్రతి గ్రామ పారిశుధ్యంపై పంచాయతీ కార్యదర్శులు చర్యలు తీసుకోవాలన్నారు. అన్ని గ్రామాల్లో ఓవర్ హెడ్ ట్యాంకులు,జీఎల్ఎస్ఆర్ ట్యాంకులు శుభ్రపరిచే విధంగా స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలన్నారు. ఎక్కడైనా సీజనల్ వ్యాధులు సోకితే దానికి పంచాయతీ కార్యదర్శులే బాధ్యత తీసుకోవాల్సి ఉంటుందని... తాను ఉన్నతాధికారులతోనూ మాట్లాడతానన్నారు. సంక్షేమ హాస్టళ్లను ప్రత్యేకాధికారులు సందర్శించి పారిశుధ్యం, ఆహార పదార్థాలు తనిఖీ చేయాల్సిందిగా సూచించారు. గ్రామాల్లో పరిసరాల పరిశుభ్రత, ప్రజల ఆరోగ్యంపై కూటమిపార్టీల సభ్యులు కూడా ఎప్పటికప్పుడు ప్రభుత్వఅధికారులను అప్రమత్తంచేస్తే మంచిదని చెప్పారు. దర్శి నియోజకవర్గం ప్రజల ఆరోగ్య పరిరక్షణకు ఒక వైద్యురాలిగా తాను ఎల్ల వేళలా అందుబాటులో ఉంటానని గొట్టిపాటి లక్ష్మి హామీ నిచ్చారు.

# హత్యలపై వైసీపీ లెక్కలను తిప్పికొట్టిన పోలీసుశాఖ

అమరావతి: ఏపీలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలో వైసీపీ కార్యకర్తలపై దాడులు చేస్తున్నారని, 31 రాజకీయ హత్యలు జరిగాయని వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను పోలీసుశాఖ తిప్పికొట్టింది. ఏపీలో రాజకీయ కక్షలతో జరుగుతున్న దాడులను తాము పార్లమెంటులో ప్రస్తావిస్తామని, రాష్ట్రంలో శాంతిభద్రతల పరిస్థితిని దేశం మొత్తానికి వివరిస్తామని మిథున్ రెడ్డి చెప్పారు. ఎంపీ మిథున్ రెడ్డి వ్యాఖ్యలపై ఏపీ పోలీస్ శాఖ స్పందించింది. ఈ ఏడాది జూన్ 4 నుంచి జులై 22 వరకు రాష్ట్రంలో రాజకీయ కారణాలతో జరిగిన హత్యలు 4 అని వెల్లడించింది. అందులో అనంతపురం జిల్లాలో 2, గుంటూరు జిల్లాలో 1, కర్నూలు జిల్లాలో 1 ఘటన జరిగాయని వివరించింది. మృతి చెందినవారిలో ముగ్గురు టీడీపీకి చెందినవారని, ఒకరు వైసీపీకి చెందినవారని పోలీస్ శాఖ స్పష్టం చేసింది. ఇక, పాతకక్షలు, రాజకీయ విభేదాలతో ఆవేశపూరితంగా జరిగిన గొడవల్లో పల్నాడు జిల్లాలో ఒకటి, శ్రీసత్యసాయి జిల్లాలో మరో హత్య జరిగినట్టు వెల్లడించింది. మృతులు ఇద్దరూ వైసీపీకి చెందినవారని పేర్కొంది

## సొంత బాబాయ్ హత్యకు గురైతే

# ధర్నా చేయలేదేం?

**- జగన్ పై మండిపడ్డ షర్మిల**



విజయవాడ: ఆంధ్రప్రదేశ్‌లో హత్యా రాజకీయాలపై దేశ రాజధానిలో వైసీపీ ధర్నా చేస్తుందంటూ మాజీ సీఎం జగన్ చేసిన ప్రకటనపై ఏపీ కాంగ్రెస్ చీఫ్ వైఎస్ షర్మిల తీవ్రంగా మండిపడ్డారు. అసెంబ్లీ సమావేశాలు ఎగ్గొట్టేందుకే జగన్ ఢిల్లీకి వెళుతున్నారని విమర్శించారు. ఐదేళ్ల పాలనలో ఏపీకి ప్రత్యేక హోదా కోసం ఎన్నిసార్లు ఢిల్లీలో ధర్నా చేశారని నిలదీశారు. ఏపీకి ప్రత్యేక హోదా అంశాన్ని బీజేపీకి తాకట్టు పెట్టారని ఆరోపించారు. విశాఖ స్టీల్ ప్లాంట్‌ను కాపాడలేకపోయారని మండిపడ్డారు. సోమవారం విజయవాడ లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో షర్మిల మీడియాతో మాట్లాడుతూ సొంత బాబాయ్ హత్యకు గురైతే ధర్నా చేయలేదేం అని ప్రశ్నించారు. హంతకులతో ఇప్పటికీ భుజాలు రాసుకుంటూ తిరుగుతూ సొంత చెల్లెళ్లకే వెన్నుపోటు పొడిచారు. ఐదేళ్ల పాలనలో ఏపీకి ప్రత్యేక హోదా కోసం ఏనాడైనా ధర్నా చేశారా? మరి ఇప్పుడు ఎందుకు ధర్నాలు? అధికారంలో ఉన్నన్ని రోజులు ప్రత్యేక హోదా ఊసే లేకుండా చేశారు. పోలవరం ప్రాజెక్టును, కడప, విశాఖ ఉక్కు ఫ్యాక్టరీలను పట్టించుకోలేదు, మూడు రాజధానుల పేరుతో ప్రజలను గందరగోళానికి గురిచేశారు. వీటన్నిటిపై ఏనాడూ ధర్నా చేయలేదు కానీ.. మీ పార్టీ కార్యకర్త చనిపోతే ఢిల్లీకి వెళ్లి ధర్నా చేస్తారా? అసెంబ్లీ సమావేశాలకు హాజరు కాకుండా తప్పించుకునేందుకే ఈ ఎత్తు వేశారు. మీ పార్టీ ఎమ్మెల్యేలు ఉన్నదే 11 మంది, ఉన్న ఆ కొద్దిమందైనా అసెంబ్లీలో చర్చలో పాల్గొనరా? ప్రజా వ్యతిరేక బిల్లులపై పాలకపక్షంతో కొట్లాడే అవసరం మీకు లేదనుకుంటున్నారా' అంటూ జగన్ ను షర్మిల నిలదీశారు.

వినుకొండలో జరిగిన హత్యకు కారణం వ్యక్తిగత కక్షలేనని పోలీసులు కూడా తేల్చేశారని షర్మిల గుర్తుచేశారు. హతుడు, హంతకుడు ఇద్దరూ నిన్న మొన్నటి వరకు వైసీపీతోనే ఉన్నారని గుర్తుచేస్తూ.. ఇది రాజకీయ హత్య ఎలా అవుతుందని నిలదీశారు. ఓవైపు రాష్ట్రంలో భారీ వర్షాలకు చాలా మంది జనం వరదల్లో చిక్కుకున్నారని, ఇల్లూ వాకిలీ నీట మునగడంతో దిక్కుతోచక రోధిస్తున్నారని షర్మిల చెప్పారు. వారిని పరామర్శించి ధైర్యం చెప్పాలని అనిపించడం లేదా అంటూ జగన్‌ను ప్రశ్నించారు. కేవలం మీ పార్టీ వాళ్లు ఓటు వేస్తేనే మీరు గెలిచారా? ఐదేళ్లు ప్రజల కోసం పనిచేయలేదు కానీ ఇప్పుడు ఢిల్లీకి వెళ్లి ధర్నా చేస్తారంట.. సిగ్గుండాలి కదా అంటూ జగన్‌పై షర్మిల తీవ్ర విమర్శలు చేశారు.

# రాష్ట్ర అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

- ఏడాదిన్నరలో టిడ్కో ఇళ్లు పూర్తిచేసి ఇస్తాం
- రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని బట్టి పూర్తిస్థాయి బడ్జెట్
- మదనపల్లి ఘటనలో నిందితులను వదిలేది లేదు
- త్వరలో సమాచారశాఖలో ఖాళీ పోస్టుల భర్తీ
- గృహనిర్మాణ, ఐపీఆర్ మంత్రి కొలుసు పార్థసారథి

మచిలీపట్నం(చైతన్యరథం): రాష్ట్ర అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, ప్రజా సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా పనిచేస్తుందని రాష్ట్ర గృహ నిర్మాణం, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి పేర్కొన్నారు. సోమవారం మచిలీపట్నం రహదారులు భవనాలుఅతిథిగృహంలో మీడియా సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా విలేకరులు అడిగిన పలు ప్రశ్నలకు బదులిస్తూ టిడ్కో ఇళ్లు ఆనాడు సీఎంగా ఉన్నప్పుడే చంద్రబాబు 80 నుంచి 85 శాతం పూర్తి చేశారని, గత ప్రభుత్వం వాటిని పాడుపడేలా చేసిందన్నారు. వచ్చే ఒకటిన్నర సంవత్సరంలోగా అందుబాటులో ఉన్న ఆర్థిక వనరులను దృష్టిలో ఉంచుకుని ఇళ్ల నిర్మాణం పూర్తి చేస్తామని వివరించారు. మౌలిక వసతులు ఏర్పాటు చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. ఆ ప్రకారం అన్ని వస తులు కల్పించి ఇళ్లను పూర్తిచేసి లబ్ధిదారులకు అందజేస్తామని తెలిపారు. పేదల కోసం ప్రకటించిన 20లక్షల ఇళ్లలో ఇప్పటివరకు 6.80ఇళ్లు నిర్మించారన్నారు. గతంలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఎన్టీఆర్ హౌసింగ్ కింద ఇళ్లను మంజూరు చేసిందన్నారు. వాటికి 50వేల నుంచి 2 లక్షల వరకు లబ్ధిదారులకు ఆర్థిక సహాయం అందించిందన్నారు. వాటికి ఒక్క రూపాయి కూడా ఖర్చు



చేయలేదని, కేంద్ర ప్రభుత్వం నిధులు ఇచ్చినా కూడా గత ప్రభుత్వం ఖర్చు చేయలేదన్నారు. ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్‌పై విలేకరులు అడిగిన ప్రశ్నకు మంత్రి బదులిస్తూ రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని పరిగణలోకి తీసుకుని పూర్తిస్థాయి బడ్జెట్‌ను త్వరలో ప్రవేశపెడతామని వివరించారు.

**మదనపల్లి ఘటనలో ఎంతటివారైనా కఠిన చర్యలు**

మదనపల్లి సబ్ కలెక్టర్ కార్యాలయంలో అగ్ని ప్రమాదం జరిగి రికార్డులు కాలిపోయిన సంఘటనపై రాష్ట్ర ముఖ్యమంత్రి తీవ్రంగా స్పందించి డీజీపీని అక్కడికి పంపించారని, విచారణ జరుగుతుందన్నారు. నేరానికి పాల్పడిన వారు ఎంతటి వారైనా సరే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. త్వరలో నేర రహిత ఆంధ్రప్రదేశ్‌గా రాష్ట్రాన్ని తీర్చిదిద్దుతామని చెప్పారు.

**సమాచార కమిషనర్‌పై విచారణ**

రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ కమిషనర్‌పై వచ్చిన ఆరోపణలపై విజిలెన్స్ విచారణ జరుగుతుందన్నారు. పాత్రికేయులకు అక్రిడేషన్లు, ఇతర న్యాయమైన కోరికలు రాష్ట్ర ముఖ్యమంత్రితో మాట్లాడి ఆమోదించేలా చూస్తామని తెలిపారు. సమాచార శాఖలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేసేందుకు అన్ని విధాలా చర్యలు తీసుకుంటామని వివరిం చారు. గృహ నిర్మాణ శాఖలో పేదవారికి గృహాలు దక్కేలా చూస్తామని ఎక్కడా అవినీతి అక్రమాలు జరగకుండా చర్యలు తీసుకుంటామని చెప్పారు.

# నీ సామాజిక న్యాయానికి హ్యాట్సాఫ్ జగన్ రెడ్డి

- పార్టీ పదవుల్లో సైతం కానరానీ బలహీనవర్గాలు
- ఎక్స్ వేదికగా మండిపడ్డ టీడీపీ అధికార ప్రతినిధి సయ్యద్ రఫీ



అమరావతి (చైతన్యరథం):నా ఎస్సీ, నా ఎస్టీ, నా బీసీ, నా మైనారిటీ అంటూ దీర్ఘాలు పలుకుతూ జగన్‌రెడ్డి చేసే ప్రసంగాలన్నీ కేవలం మాటలకే పరిమితమని, ఏనాడు బడుగు బలహీన వర్గాలకు గురించి ఆయన ఆలోచన చేయలేదని టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి సయ్యద్ రఫీ ఆగ్రహం వ్యక్తం చేశారు. కేవలం బలహీన వర్గాలను ఓటు బ్యాంకుగా చూసే జగన్‌రెడ్డి అధికారంలోకి ఉన్నా లేకున్నా తన సామాజిక వర్గానికి చెందిన వారికి పెద్దపీట వేస్తూ... బడుగులను మోసం చేస్తున్నారని అన్నారు. నాడు అధికారంలోకి ఉన్నప్పుడు సొంత సామాజిక వర్గానికి ముఖ్యమైన పదవులు కట్టబెట్టిన జగన్ రెడ్డి... నేడు ఓడిపోయినప్పటికి తన సామాజికవర్గానికి చెందిన రెడ్లకే పార్లమెంటరీ పార్టీనేత వై.వీ సుబ్బారెడ్డి, లోక్ సభ నేత మిథున్ రెడ్డి, రాజ్యసభ నేతగా విజయసాయిరెడ్డి, శాసనమండలి ప్రతిపక్ష నేతగా లేళ్ల అప్పిరెడ్డిని నియమించి తన నైజాన్ని బయటపెట్టుకున్నారని రఫీ మండిపడ్డారు. చింత చచ్చినా పులుపు చావలేదన్న సామెతను తన తీరుతో జగన్ గుర్తుకు తెస్తున్నారని రఫీ ఎద్దేవా చేశారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా వైసీపీ నాయకుడు జగన్‌ను ఉద్దేశించి సయ్యద్ రఫీ ట్వీట్ చేశారు. హాట్సాఫ్ జగన్ రెడ్డి నీ సామాజిక న్యాయానికి అంటూ ట్యాగ్ చేశారు.

# ఏపీ ఇమేజ్ ను దెబ్బతీసేందుకు జగన్ కుట్ర

- రాష్ట్రంలో 36 మంది ఎక్కడ చనిపోయారో జగన్‌రెడ్డి చూపించాలి
- సవాల్ చేసిన టీడీపీ అధికార ప్రతినిధి పాతర్ల రమేష్



అమరావతి (చైతన్యరథం): ఏపీ ఇమేజ్ ను దెబ్బతీసేందుకు జగన్ కుట్రలు పన్నుతు న్నారని టీడీపీ అధికార ప్రతినిధి పాతర్ల రమేష్ మండిపడ్డారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రజలకు జరుగుతున్న మేలు, అభివృద్ధికి పడుతున్న అడుగులను చూసి ఓర్వలేక... శవాలను తినే రాబందులు వచ్చినట్లు శవరాజకీయం కోసం జగన్ రెడ్డి విఫలయత్నం చేశాడని అన్నారు. రాష్ట్రంలో 36 రాజకీయ హత్యలు జరిగాయని తప్పుడు ప్రచారం చేస్తున్నారని, దమ్ముంటే ఆ వివరాలను ప్రభుత్వానికి ఇవ్వాలి జగన్‌రెడ్డికి పాతర్ల రమేష్ సవాల్ చేశారు. 36 మందిపై రాజకీయ హత్యలు జరిగితే ఎందుకు పరామర్శకు వెళ్లలేదని ప్రశ్నించారు. కాకిలెక్కలు చెబుతూ.. ప్రభుత్వంపై కారు కూతలు కూస్తే ప్రజలు ఇంకా నమ్మేస్తారని జగన్‌రెడ్డి అనుకుంటున్నారని, జగన్‌రెడ్డి గల్లిలో ధర్నా చేసినా ఢిల్లీలో ధర్నాలు చేసినా ఈ ఫేక్ జగన్‌రెడ్డి అబద్దాలు ప్రజలు నమ్మే పరిస్థితుల్లో లేరన్నారు.

వినుకొండలో బాధితుల కన్నీళ్లు తుడుస్తున్నట్లుగా నటించిన జగన్ రెడ్డి... బాధిత కుటుంబానికి తన పార్టీ నుంచి కనీసం రూ.5,000 అయినా ఆర్థిక సాయం చేయడం బాధాకరమన్నారు. వైసీపీ ఐదేళ్ల పాలనలో విచ్చలవిడిగా గంజాయి, డ్రగ్స్ సరఫరా చేశారని, వాటి మత్తులో యువత పెడదారి పట్టిందన్నారు. వినుకొండలో జరిగిన హత్య కూడా గంజాయే మూలకారణమన్నారు. హంతకుడికి టీడీపీకి ఎటు వంటి సంబంధం లేదని, అయినా జగన్ ఈ విషయంలో రాజకీయ ప్రయోజనం కోసం ప్రభుత్వంపై బురదజల్లే ప్రయత్నం చేయడం దుర్మార్గమన్నారు. బాధిత కుటుంబాన్ని పరామర్శించడానికి వెళ్లిన జగన్.. తన బటన్ నొక్కుడు కార్యక్రమాల గురించి రషీద్ తల్లిదండ్రులతో చెప్పడం చూసి అక్కడున్న వారంతా హతాశులైయారని అన్నారు. రాష్ట్రంలో ఏదో జరిగిపో తుందని రాష్ట్రపతి పాలన పెట్టాలంటూ ఢిల్లీ ధర్నాలు చేస్తామని జగన్ వెల్లడించడం హస్యాస్పందంగా ఉందన్న పాతర్ల రమేష్... జగన్ రెడ్డికి ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా సొంత చెల్లికి న్యాయం చేసి వివేకా హంతకుల్ని కోర్టు ముందు నిలబెట్టాలని డిమాండ్ చేశారు.

# సీసీ రోడ్ల నిర్మాణానికి ఎమ్మెల్యే గళ్లా మాధవి శంకుస్థాపన

- మంచినీటి కనెక్షన్లు, డ్రైయిన్ల ఏర్పాటుకు అంచనాలు సిద్ధం చేయాలని ఆదేశం



గుంటూరు (చైతన్యరథం): గుంటూరు పశ్చిమ నియోజకవర్గం 42వ డివిజన్లోని నవభారత్ నగర్ నాలుగో లైన్ లో సీసీ రోడ్లు, డ్రెయిన్లు నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్లా మాధవి సోమవారం ప్రారంభించారు. నవభారత్ నగర్ ఒకటో లైన్ 2వ అడ్డరోడ్‌లో సీసీ రోడ్లుకు 22 లక్షల రూపాయల అంచనాలతో పనులకు ఎమ్మెల్యే గళ్లా మాధవి స్థానిక కార్పొరేటర్ వేములపల్లి శ్రీరాంప్రసాద్ (బుజ్జి)తో కలసి శంకుస్థాపన చేశారు.

అనంతరం మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్లా మాధవి మాట్లాడుతూ... ఎన్నో సంవత్సరాలుగా నవభారత్ నగర్‌లో రోడ్లు మరియు డ్రెయిన్లు కూడా అభివృద్ధికి నోచుకోకపోవడం బాధాకరమని, నియోజకవర్గ మొత్తం ఇదే పరిస్థితి కనిపిస్తుందన్నారు.

నవభారత్ నగర్ లో కూడా మంచినీటి ఎద్దడి ఉండటం చూస్తుంటే అభివృద్ధిని గత ప్రభుత్వం మరిచినట్లు ఉందని ఎద్దేవా చేశారు. వారం రోజులలో అధికారులు మంచినీటి సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు. అదేవిధంగా నియోజకవర్గం మొత్తం రోడ్లు డ్రైన్లు బాగు చేయటానికి అవసరమైన నిధుల అంచనాలను సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కనపర్తి శ్రీనివాసరావు, కిరణ్ కుమార్ రెడ్డి,రాధాకృష్ణ, శ్రీనివాస్, బోసు, తిలక్, పున్నయ్య చౌదరి, బంగారు బాబు, నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

# అసెంబ్లీ ఎగొట్టడానికే ఢిల్లీలో ధర్నాలు

- చిత్తశుద్ధి ఉంటే అసెంబ్లీలో శాంతిభద్రతలపై చర్చకు రావాలి
- జగన్‌రెడ్డిని సవాల్ చేసిన టీడీపీ రాష్ట్ర కార్యనిర్వహాక కార్యదర్శి మన్నవ మోహనకృష్ణ



గుంటూరు (చైతన్యరథం): జగన్‌రెడ్డి ఐదేళ్ల విధ్వంసకర, భయానక పరిపాలన చూసిన జనం మొన్నటి ఎన్నికల్లో చావుదెబ్బకొట్టడంతో రాజకీయ అరణ్యవాసంలో చిక్కుకొని దిక్కుతోచని స్థితిలో అబద్దాలు, ధర్నాలతో ప్రజల్ని మభ్యపెట్టాలని చూస్తున్నారని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వహాక కార్యదర్శి మన్నవ మోహనకృష్ణ ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన పెట్టాలి... ప్రభుత్వాన్ని రద్దు చేయాలంటూ ఢిల్లీలో ధర్నాలు చేస్తానని జగన్ ప్రకటించడం విడ్డూరంగా ఉందని, అసెంబ్లీ సమావేశాలు ఎగొట్టడానికే ఈ దిక్కుమాలిన ధర్నాలకు తెర తీశారని మండిపడ్డారు. కొత్త ప్రభుత్వం ఏర్పడి 60 రోజులు కూడా గడవక ముందే రాష్ట్రంలో శాంతి భద్రతలు లేవని రాష్ట్రపతి పాలన విధించాలని ఢిల్లీలో జగన్ ధర్నాలు చేస్తానని ప్రకటించడం చూస్తుంటే అసలు ఆయన మనిషేనా అనే అనుమానం కలగకమానదన్నారు. ఎన్డీయే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలో 36 రాజకీయ హత్యలు జరిగాయంటూ నోటికొచ్చిన అంకెలతో అబద్దాలు చెబుతూ ప్రజలను తప్పుదారి పట్టిస్తున్న జగన్‌రెడ్డిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. రాజకీయ హత్యలు అంటూ ప్రభుత్వానికి ఆపాదిస్తున్న జగన్‌కి నిజంగా చిత్తశుద్ధి, ధైర్యం ఉంటే అసెంబ్లీలో శాంతిభద్రతలపై ప్రభుత్వం ప్రవేశపెట్టబోతున్న శ్వేతపత్రంపై చర్చలో పాల్గొనాలని సవాల్ చేశారు. అబద్దాలు ప్రచారం చేసి రాజకీయంగా బతకడానికి అలవాటుపడిన జగన్‌రెడ్డికి జనం గోరీకట్టినా బుద్ది రావడం లేదని ధ్వజమెత్తారు. రాష్ట్ర ప్రజలు ఇంకా తన అబద్దాలు నమ్ముతారనే భ్రమలో జగన్‌రెడ్డి బతుకుతున్నారని, రాజకీయ డ్రామాలు రక్తికట్టించడంలో ఆయన అభినవనటుడిగా గుర్తింపు పొందారని మోహనకృష్ణ ఎద్దేవా చేశారు. ఐదేళ్లు ప్రజల్లోకి రాని వ్యక్తి నేడు శవం కనిపించగానే శవాలపై వాలి శవరాజకీయాలు చేస్తున్నారని, జగన్ ఎన్ని ధర్నాలు చేసినా, తలకిందులుగా తపస్సుచేసినా మరోసారి నమ్మడానికి ప్రజలు సిద్దంగా లేరన్న విషయం తెలుసుకోవాలని మోహనకృష్ణ హితవు పలికారు.

# రాష్ట్రాభివృద్ధికి ఆరు రొట్టెలు వదిలిన టీడీపీ నేతలు

- నెల్లూరులో ఘనంగా సాగుతున్న రొట్టెల పండుగ



నెల్లూరు (చైతన్యరథం): మత సామరస్యానికి ప్రతీకగా నిలిచే నెల్లూరు బారాషాహిద్ దర్గా రొట్టెల పండుగను నగరంలోని 47వ డివిజన్ టీడీపీ ఇన్‌ఛార్జ్ ధర్మవరం గణేష్ కుమార్ ఆధ్వర్యంలో పార్టీ నేతలు ఘనంగా నిర్వహించారు. స్థానిక స్వర్ణాల చెరువులో ఆరు రొట్టెలను నాయకులు వదిలారు. రాష్ట్ర మంత్రి నారాయణ ఆధ్వర్యంలో నెల్లూరు స్మార్ట్ సిటీ ప్రపంచంలోనే నెంబర్ వన్ స్థానంలో నిలవాలని, రాష్ట్రాభివృద్ధిలో ఏపీ ముందు వరుసలో ఉండాలని, మహాశక్తి పథకాలతో పాటు సంక్షేమ పథకాలన్నింటికి నిధులు సమకూరి ప్రజలకు అందాలని, అమరావతి రాజధానిగా తత్వరగా అభివృద్ధి చెందాలని, తెలుగుదేశం పాలనలో ప్రజలంతా సుఖ సంతోషాలతో ప్రశాంతంగా జీవించాలని, టీడీపీ కార్యకర్తలు, నాయకులకు మంచి జరగాలని కోరుతూ నేతలు రొట్టెలను వదిలారు. అనంతరం ధర్మవరం గణేష్ కుమార్ మాట్లాడుతూ... దేశ విదేశాల్లో రొట్టెల పండుగకు ఎనలేని గుర్తింపు ఉందని, ఇక్కడ మనస్ఫూర్తిగా కోరుకున్న కోరికలు నెరవేరుతాయని అన్నారు. చంద్రబాబు పాలనలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలని ఆ భగవంతుడి ఆశీస్సులు ఆయన మెండుగా ఉండాలని కోరుకున్నట్లు గణేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎనికపాటి చెంగయ్య, అబ్దుల్ రెహమాన్, కలవకుంట భాస్కర్, కోటపాటి రాజా, సిద్ధ కళాచారి, ముని కుమార్, ఆర్కాట్ కృష్ణ, చంద్రశేఖర్ అద్దంకి, కంచి కృష్ణ, వీరమల్ల చంద్ర, ముని శంకర్, జస్వంత్, హరీష్, చందన, మేఘన, త్రివేణి, రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన ప్రసాద్ కుటుంబానికి ఆర్థిక సహాయం

- అందించిన ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు



మడకశిర (చైతన్యరథం): మండల పరిధిలోని బుల్లసముద్రం గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్త ప్రసాద్ ఉదయం బుళ్ళసముద్రం గ్రామంలో రోడ్డును దాటు తుండగా ఐచర్ వాహనం ఢీకొని రోడ్డు ప్రమాదంలో ప్రసాద్ అక్కడికక్కడే మృతి చెందారు. విషయం తెలుసుకున్న స్థానిక ఎమ్మెల్యే ఎంఎస్ రాజు , మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి , చరవాణి ద్వారా కుటుంబ సభ్యులతో మాట్లాడి తెలుగుదేశం పార్టీ కార్యకర్త ప్రసాద్ కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు వెంటనే స్పందించి తన వ్యక్తిగత సహాయకులు రవికుమార్ ద్వారా 20వేల రూపాయలు కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందజేశారు.టీడీపీ కార్యకర్త మృతుడు ప్రసాద్ కుటుంబానికి అన్ని విధాలుగా తోడుంటామని ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి వారి కుటుంబానికి భరోసా ఇచ్చారు.



మదనపల్లిలో అగ్ని ప్రమాదం కీ గురైన సబ్ కలెక్టర్ కార్యాలయ ఘటన పై విచారణ జరిపి బాధ్యులను కఠినంగా శిక్షించాలని డీజీపీ ద్వారకా తిరుమలరావుని కలిసి వినతిపత్రం ఇచ్చిన జిల్లా అధ్యక్షులు జగన్ రాజు,తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామ్ చినబాబు , తంబళ్లపల్లి ఇంచార్జ్ జయచంద్ర రెడ్డి , మల్లికార్జున నాయుడు ,యశస్వి రాజు మరియు టీడీపీ నేతలు.

చైతన్యరథం

# కొండ ప్రాంతాల్లోని సమస్యలన్నీ పరిష్కరిస్తాం

❑ 6వ డివిజన్ చలసాని వీధిలో రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్



విజయవాడ తూర్పు (చైతన్యరథం): కొండ ప్రాంతాల్లోని సమస్యలను అధునాతన టెక్నాలజీతో పరిష్కరిస్తామని తూర్పు నియోజకవర్గ శాసనసభ్యులు గద్దె రామ్మోహన్ అన్నారు. సోమవారం ఉదయం తూర్పు నియోజకవర్గ పరిధిలోని 6వ డివిజన్ రావిచెట్టు సెంటర్ దగ్గర చలసాని వారి వీధిలో రోడ్డు నిర్మాణ పనులకు ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ హాజరై కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేసి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ మాట్లాడుతూ కొండ ప్రాంత వాసులకు ఏ విధమైన ఇబ్బంది లేకుండా అన్ని సౌకర్యాలు కల్పించడానికి నారా చంద్రబాబు నాయుడి ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందన్నారు. గతంలో కార్పొరేషన్లో మేయర్గా కమ్యూనిస్టు నాయకులు టీ. వెంకటేశ్వరరావు ఉన్నప్పుడు రాష్ట్రంలో తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలో ఉందన్నారు. కార్పొరేషన్, రాష్ట్ర ప్రభుత్వం సంయుక్తంగా కలిసి కొండ ప్రాంతాల్లో సౌకర్యాలు కల్పించామని చెప్పారు. కొండ ప్రాంతాల్లో నివాసం ఉంటున్న వారిలో వృద్ధులు, వికలాంగులు సైతం రాకపోకలు సులభంగా సాగేందుందుకు ప్రయోగాత్మకంగా కొండ ప్రాంతాల్లో మెట్లతో పాటు రెయిలింగ్ నిర్మాణం చేయించిన ఘనత నారా చంద్రబాబు నాయుడేదనని అన్నారు. కొండ ప్రాంత వాసులకు అధునాతన టెక్నాలజీతో సౌకర్యాలు కల్పిస్తామని ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ చెప్పారు. కొండ ప్రాంతాల్లోని అన్ని సమస్యలను పరిష్కరిస్తామని ఆయన కొండ ప్రాంత వాసులకు హామీ ఇచ్చారు. డివిజన్ తెదేపా అధ్యక్షులు పడాల గంగాధర్ మాట్లాడుతూ.. కొండ ప్రాంతాల్లో గతంలో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు చేసిన అభివృద్ధేనని, 2019-24 మధ్య కాలంలో వైఎస్సార్సీపీ ప్రభుత్వం చేసిన అభివృద్ధి ఏమీ లేదన్నారు. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా, గద్దె రామమోహన్ ఎమ్మెల్యేగా ఉన్న సమయంలోనే తూర్పు నియోజకవర్గ పరిధిలోని కొండ ప్రాంతాల్లో అభివృద్ధి జరిగిందన్నారు. ఇప్పుడు చంద్రబాబు నాయుడు, గద్దె రామ్మోహన్ హయాంలోనే కొండ ప్రాంతాల్లో మరింతగా అభివృద్ధి జరుగుతున్నాయన్నారు.

జనసేన నాయకుడు పల్లి దుర్గా ప్రసాద్ మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత తూర్పు నియోజకవర్గంలోని రోడ్ల శంకుస్థాపన ఎక్కువగా జరుగుతున్నాయన్నారు. కూటమి ప్రభుత్వంలో నియోజకవర్గంలోని అన్ని సమస్యలను పరిష్కరించడం జరుగుతుందన్నారు.

ఈ కార్యక్రమంలో గుమ్మడి గురుప్రసాద్, పునుగుమాటి మోహనరావు, నాగుమోతు రాజా, ఇ.ఇ. సామ్రాజ్యం, పిల్ల గోవింద్, మజ్జి రామినాయుడు, గద్దె రమేష్, నూతక్కి బ్రహ్మయ్య, మధార్ బీ, సీరా ప్రసాద్, మొకర సోమినాయుడు, కండుబోతు దుర్గ తదితరులు పాల్గొన్నారు.

# నెల్లూరులో పారిశుద్ధ్యం అధ్వానం

❑ నగర కమిషనర్ కు వినతిపత్రం అందజేసిన టీడీపీ నేత ధర్మవరం సుబ్బారావు



నెల్లూరు (చైతన్యరథం) : వైసీపీ పాలనలో పారిశుద్ధ్యం అధ్వానంగా మారిందని రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షుడు ధర్మవరం సుబ్బారావు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రస్తుతం వర్షాకాలం కావడంతో 47వ డివిజన్ పరిధిలోని కుక్కలగుంట, నారాయణరావుపేట, కంసాలివీధి, శివాలయం తదితరల ప్రాంతాల్లో మురుగు నీరు రోడ్లపైకి చేరడంతో పరిసరాలన్నీ అపరిశుభ్రంగా మారడంతో ప్రజలు రోగాల బారిన పడుతున్నారని వెంటనే అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ మేరకు సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక వెబ్‌పోర్టల్‌ను వినియోగించుకున్న ఆయన... నెల్లూరు నగర కమిషనర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ధర్మవరం సుబ్బారావు మాట్లాడుతూ... వైసీపీ ప్రభుత్వం గడిచిన ఐదేళ్లుగా ప్రజలపై చెత్త పన్నులు వసూల్ చేసేందే తప్పా... నగరంలో ఎక్కడ కూడా సరైన పారిశుద్ధ్యం పనులు చేపట్టలేదన్నారు. కుక్కలగుంట ప్రాంతంలో ఉయ్యాల కాలువలో గత ఐదేళ్లుగా పూడికతీత పనులు చేపట్టలేదని, ఫలితంగా వ్యాధులు ప్రబలుతుండటంతో ప్రజలు ఆసుపత్రుల చుట్టూ ప్రదక్షిణ చేస్తున్నారన్నారు. దోమలు, ఈగలు విజృంభించడంతో పాటు పందులు స్వైర్యవిహారం చేస్తున్నాయని, అనేక మంది జ్వరాల బారిన పడుతూ ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. వీధుల్లో చెత్తాచెదారం పేరుకుపోయి పారిశుద్ధ్యం అధ్వానంగా మారిందని, పట్టించుకోవాల్సిన అధికారులు పత్తాలేకుండా పోయారని మండిపడ్డారు. నగర ప్రజలకు అహ్లాదాన్ని పంచే పార్కులు సైతం గత ఐదేళ్లుగా ఎటువంటి నిర్వహణ లేకపోవడంతో అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారాయన్నారు. నగర పరిశుభ్రతతో పాటు పార్కుల రక్షణకు అధికారులు చర్యలు చేపట్టాలని, నెల్లూరు నగరాభివృద్ధి కోసం నాడు మున్సిపల్ మంత్రిగా పి.నారాయణ ఎంతో శ్రమించారని, నేడు నగరాన్ని ఒక స్మార్ట్ సిటీగా రూపొందించేందుకు కృషి చేస్తున్నారని అధికారులు సైతం తోడ్పాటును అదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నేతలు డాక్టర్ గణేష్ కుమార్, ఎనికపాటి చెంగయ్య, అబ్దుల్ రెహమాన్, కలవకుంట భాస్కర్, కోటపాటి రాజా, సిద్ధ కళాచారి, ముని కుమార్, ఆర్కాట్ కృష్ణ, లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

# జగ్గంపేట ఎన్టీఆర్ విగ్రహం వద్ద అన్న క్యాంటీన్‌లో పేదలకు అన్నదానం

❑ ఆగస్టు 15 నుండి అన్నా క్యాంటీన్లు పునరుద్ధరణ

❑ మండల టీడీపీ అధ్యక్షులు మారిశెట్టి భద్రం, క్లస్టర్ ఇంచార్జ్ బొల్లం రెడ్డి రామకృష్ణ



జగ్గంపేట (చైతన్యరథం) : స్థానిక కాకినాడ రోడ్డులో గల ఎన్టీఆర్ కాంస్య విగ్రహం వద్ద ప్రతి సోమవారం తెలుగుదేశం పార్టీ అధ్వర్యంలో నిర్వహిస్తున్న అన్న క్యాంటీన్ ఈ వారం గండేపల్లి మండలం గండేపల్లి గ్రామానికి చాగంటి వెంకట గోపాలకృష్ణ మోహన్ అన్నా క్యాంటీన్‌కి ఆర్థిక సహాయం అందించి పేదలకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమానికి జగ్గంపేట మండల పార్టీ అధ్యక్షులు మారిశెట్టి భద్రం ముఖ్యఅతిథిగా హాజరై బొల్లం రెడ్డి రామకృష్ణతో కలిసి మాట్లాడుతూ.. గత సంవత్సరం ఏడు నెలల కాలంగా ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, కాకినాడ జిల్లా టీడీపీ అధ్యక్షులు జ్యోతుల నవీన్ ఆధ్వర్యంలో అన్న క్యాంటీన్ నిర్వహిస్తున్నామని దీనికి దాతలు ముందుకొచ్చి సహాయం అందిస్తున్నారని తెలియజేశారు. గత ప్రభుత్వంలో ఈ సైకో జగన్ రెడ్డి పేదల నోటి కాడ అన్నం లాగి అన్న క్యాంటీన్ రద్దు చేశారని మళ్లీ తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిందని ఆగస్టు 15 నుండి అన్నా క్యాంటీన్లు పున ప్రారంభించి ఐదు రూపాయలకే పేదలకు అన్నం అందించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బొల్లం రెడ్డి రామకృష్ణ, కొత్త కొండబాబు, బుర్రి సత్తిబాబు, వేములకొండ జోగారావు, బస్వా చినబాబు, చిటికెల కన్నబాబు, కంటిపూడి సూరిబాబు, యల్లమిల్లి సీఎం, రాయి సాయి, ఎండి కాజా, ప్రేమ స్వరూప్ బుజ్జి , నల్లమాటి ఆనంద్, ముక్క పాలు బాబు, మల్లు వలపు ఈశ్వరరావు, సాంబరపు వెంక టేశ్వర రావు, సుందరం, పుర్రె వీరబాబు, కొత్త నాగ పండు తదితరులు పాల్గొన్నారు.

# తప్పుడు కేసుల నుంచి తక్షణమే విముక్తి కల్పించండి

**- చిత్తూరు జిల్లా ఎస్పీకి టీడీపీ నేతల విన్నపం**



చిత్తూరు (చైతన్యరథం): వైసీపీ పాలనలో టీడీపీ కార్యకర్తలపై నమోదు చేసిన తప్పుడు కేసుల నుంచి తక్షణమే విముక్తి కల్పించాలని చిత్తూరు జిల్లా ఎస్పీకి టీడీపీ నేతలు వినతి పత్రం అందజేశారు. అనంతరం టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి సప్తగిరి ప్రసాద్ మాట్లాడుతూ... 2019 నుండి 2024 వరకు అప్పటి పోలీస్ అధికారులు ఒక పథకం ప్రకారం వైసీపీ నాయకుల ఒత్తిళ్ళ మేరకు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలపై తప్పుడు కేసులు బనాయించి తీవ్రంగా మానసిక ఆందోళనకు గురి చేశారని అన్నారు. ముఖ్యంగా 144 సెక్షన్, 30 పోలీస్ ఆక్ట్, 307, 353, ఎస్సీ, ఎస్టీ, అత్యాచార నిరోధక చట్టం, హౌస్ అరెస్టులని అనేక కేసులతో పాటు... ముందస్తు అరెస్టులతో తీవ్ర ఇబ్బందులకు గురి చేశారని ఆవేదన వ్యక్తం చేశారు.

కొందరు పోలీసు అధికారులు ఉద్దేశపూర్వకంగా మాపైన అధికార దుర్వినియోగి పాల్పడ్డారని, దీంతో మా కుటుంబాలు తీవ్రమైన మానసిక ఆందోళనకు గురయ్యాయని అన్నారు. పూతలపట్టు, చిత్తూరు, పుంగనూరు లాంటి ప్రాంతాల్లో కుప్పలు కుప్పలుగా 307 ఐపిసి కేసులు మాపై నమోదు చేసి భయభ్రాంతులకు గురి చేశారని, దీంతో ఆర్థికంగా ఇబ్బంది పడడమే కాకుండా, మానసికంగా కూడా తీవ్ర ఇబ్బందులకు గురైయ్యామన్నారు. తప్పుడు కేసులపై ఎస్పీ వెంటనే స్పందించి కేసులపై విచారణ చేసి వాటి నుంచి తమకు విముక్తి కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆసైన్డ్ భూముల ఫైల్ దగ్ధంలో వైసీపీ కుట్ర

**- టీడీపీ రాష్ట్ర ఎస్టీ సెల్ అధ్యక్షులు ఎం. థారు నాయక్**



అమరావతి (చైతన్యరథం) : మదనపల్లె సబ్ కలెక్టరేట్‌లో కీలక ఫైళ్లు దగ్ధంలో మదనపల్లె, తంబళ్లపల్లె, పుంగనూరు భూరికార్డులు మరియు అసైన్డ్ భూముల ఫైళ్లు, అసైన్డ్, 22ఏ, కోర్టు కేసుల, భూముల రిసర్వే ఫైళ్లు దగ్ధమైనట్లు ప్రాథమిక సమాచారం ఉందని ఈ ఘటన వెనుక వైసీపీ నాయకుల పాత్ర ఉందని టీడీపీ రాష్ట్ర ఎస్టీ సెల్ అధ్యక్షులు ఎం. థారు నాయక్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదివారం రాత్రి 11:24 గంటలకు ప్రమాదం జరిగినట్లు జిల్లా కలెక్టర్ నివేదిక విడుదల చేశారని, ఈ సంఘటనపై జిల్లా రెవిన్యూ శాఖ అధికారులు స్పందన లేకపోవటంపై దారుణమన్నారు. ఆదివారం రాత్రి 10:30వరకు ఆఫీసులో గౌతం అనే ఉద్యోగి ఆ సమయం వరకు ఉండటానికి కారణాలేంటి అనే విషయం విచారణ కొనసాగుతుందని, ఆదివారం రోజున ఉద్యోగి అక్కడకు ఎందుకు వెళ్ళాడు? సెల్ ఫోన్ సిగ్నల్ ఆధారంగా ఘటన సమయంలో సంచరించిన వ్యక్తులు వివరాలు, కాల్ డేటా సేకరించే పనిలో పోలీసులు ఉన్నారని అన్నారు. వైసీపీ అధికారంలోకి ఉన్నప్పుడు ఏకంగా కోర్టు లో ఉన్న ఫైల్స్ ను కాకాణీ గోవర్ధన్ రెడ్డి అతని అనుచరులు దగ్ధం చేశారని, నేడు ఇదే తరహాలో మదనపల్లె సబ్ కలెక్టరేట్‌లో 25 కీలక రన్నింగ్ ఫైళ్లు దగ్ధం కావడం పలు అనుమానాలకు తావిస్తుందన్నారు. మదనపల్లె సబ్ కలెక్టరేట్ కేంద్రంగా మాజీ మంత్రి పెద్దిరెడ్డి అతని అనుచరులు భూ దందాలు చేపట్టారని, ప్రభుత్వ భూములన్నీ గత ప్రభుత్వంలో అడ్డూ అదుపు లేకుండా వైసీపీ నేతలు దోచుకున్నారని థారునాయక్ ఆరోపించారు. మాజీ మంత్రి పెద్దిరెడ్డి కనుసన్నల్లోనే ఆక్రమణలు జరిగాయని, పెద్దిరెడ్డి ఆదేశాలతో భూ రికార్డులను మార్చేసిన అధికారులు... నూతన సబ్ కలెక్టర్‌గా మేఘా స్వరూప్ బాధ్యతలు చేపట్టడానికి గంటల ముందే ఈ ఘటన జరగడం వెనుక ఉన్న అత్యారమేమిటో బయటకు రాబోతుందన్నారు. మదనపల్లె ఘటనను ప్రభుత్వం సీరియస్‌గా తీసుకుందని, నిందితులు ఎంతటివారైనా వదిలిపెట్టేది లేదని థారునాయక్ స్పష్టం చేశారు.